# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 11, డిసెంబర్ 2025 | 16 పేజీలు




# తొలి పోరుకు.. రంగం సిద్ధం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఎన్నికల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందు పోలీస్‌శాఖ పట్టిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసింది. ఎన్నికల పోలింగ్ సామాగ్రిని ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఎన్నికలు మండల కేంద్రాల నుంచి పోలీసుల భద్రత నడుమ ప్రత్యేక వాహనాల్లో తరలించారు. పోలింగ్ నిర్వహించే బ్యాలెట్ బాక్సులను ఎన్నికల సిబ్బంది పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలించారు.




2 లో..

- తొలిదశ పంచాయితీ ఎన్నికల పోలింగ్‌కు సిద్ధం అయిన పల్లెలు
- ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్
- మధ్యాహ్నం 2గంటల తరువాత ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు
- ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు




2 లో..




# అధికారుల నిర్లక్ష్యంతో అభ్యర్థుల గుర్తులు తలకిందులై

## మొదట ఫుట్‌బాల్... తర్వాత ఉంగరం...

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికల గడువు ముగిసి రెండు సంవత్సరాల అనంతరం ఆలస్యంగా జరుగుతున్న స్థానిక పంచాయతీ ఎన్నికలలో అప్పటికే రిజర్వేషన్లతో ఏడేండ్ల బట్టి ఎదురుచూసిన ఆశావాహుల రాజకీయ జీవితాలు రెండుసార్ల వచ్చిన నోటిఫికేషన్లతో తలకిందులు కాగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలో 20 గ్రామాలను 6 క్లస్టర్లుగా అధికారులు విభజించి ఒక్కొక్క క్లస్టర్ కు రిటర్నింగ్ అధికారులను నియమించారు. మంగళవారం విత్ డ్రా చేసుకున్న సాయంత్రం 5 గంటల తర్వాత అధికారులు సిర్సపల్లి క్లస్టర్ లోని సిర్సపల్లి, పోతిరెడ్డిపేట, వెంకట్రావుపల్లి, రంగాపూర్ గ్రామాలలో నామినేషన్ వేసిన అభ్యర్థులకు అధికారుల నిర్లక్ష్యం వల్ల వారికి కేటాయించిన గుర్తులు ముందుగా 6 గంటల ప్రాంతంలో ఒకటి కేటాయించడం జరిగింది. తిరిగి రాత్రి 11 గంటల సమయంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి రాత్రి 11 గంటల సమయంలో 4 గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యుల గుర్తులు మారినట్లు అర్ధరాత్రి ప్రకటించడంతో అభ్యర్థుల భవితవ్యాలు తల్లకిందులైన సంఘటన సిర్సపల్లి క్లస్టర్ లో చోటుచేసుకుంది.

వివరాల ప్రకారం.... ఈనెల 17న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులు కేటాయించాల్సిన అధికారులు చేసిన తప్పిదంతో గందరగోళం ఏర్పడింది. హుజురాబాద్ డివిజన్ లో మూడవ విడత ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ



2 లో..

- అడ్డంగా తవ్వేయ్...
- అడిగే వారెవరు...
- అధికారుల వింత కథ
- సిటీ ఉంది
- స్మార్ట్ ఏది 5

# అంతా మా ఇష్టం...!

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** ఒక ఉన్నతస్థాయి అధికారి, అధికారికంగా కాకుండా మాటల మధ్యలో చెప్పిన విషయం వింటే విస్మయానికి గురికావాల్సిందే..అందేమిటి అనుకుంటున్నారా,తినబోతు రుచి చూడటం ఎందుకు.. అక్కడికే వస్తున్నాం సరిగ్గా..నగరంలో ఫుట్ పాత్ లను ప్రజలు వారికి నచ్చిన విధంగా మార్పులు చేర్పులు చేసుకుని,మళ్లీ ఏర్పడకుండా పెట్టవచ్చు అని ఆ అధికారి చెప్పడం వారి నిరక్ష్యానికి నిదర్శనమా లేక షరా "మామూలే"నా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.అలా అయితే అది ప్రాపర్టీ డ్యామేజ్ కిందికి రాదట.. ప్రాపర్టీ డ్యామేజ్ కిందికి రాని దానిని మేమేం చేయగలం అంటూ అధికారి మాటల సందర్భంగా చెప్పిన విషయం ఆరోపణలకు తావిస్తుంది.అయితే ప్రశ్న ఏమిటంటే ఈ మాత్రం దానికి కోట్ల రూపాయలు ఎందుకు దండగా...ఇదే విషయం అధికారికంగా రాత పూర్వకంగా చెబితే నో కాస్ట్ ఫుట్ పాత్ అయిపోయేదిగా,ఈ మాత్రం అధికారులకు తెలియదా అంటూ ప్రజలు గుసగుసలాడుతున్నారు... విషయం ఏంటా అని వార్త ఆరాతీయగా విస్మయపరిచే విషయాలు బయటపడ్డాయి...




2వ పేజీలో...

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసింది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

## అధికారుల నిర్లక్ష్యంతో అభ్యర్థుల గుర్తులు తలకిందులై

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నెల 9న ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణ మధ్యాహ్నం 3 గంటలకు పూర్తి కావడంతో మిగిలిన అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారి ప్రకటించి వారికి గుర్తులు ఎన్నికల సంఘం రూపొందించిన నిబంధనల ప్రకారం కేటాయించాలి. హుజురాబాద్ మండలంలోని 20 గ్రామాలను ఆరు క్లస్టర్లుగా విభజించి ఒక్కొక్క క్లస్టర్ కు రిటర్నింగ్ అధికారులను నియమించారు. సిర్సపల్లి క్లస్టర్ లో సిర్సపల్లి, పోతిరెడ్డిపేట, వెంకట్రావుపల్లి, రంగాపూర్ గ్రామాలు ఉన్నాయి. నామినేషన్ల స్వీకరణ ఉపసంహరణ ఈ క్లస్టర్ లోనే జరుగుతాయి. కాగా మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తికాగానే రిటర్నింగ్ అధికారి సర్పంచ్, వార్డు సభ్యులకు గుర్తులను కేటాయించి వారికి ఫామ్ - 9 ద్వారా అందజేశారు. దాంతో పోటీ చేసే అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తులతో పోస్టర్లు, కరపత్రాలు, స్టిక్కర్లు ప్రింట్ చేయించి ప్రచారం ప్రారంభించుకున్నారు. కాగా రాత్రి 11 గంటల సమయంలో అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి నుండి మీ గుర్తు మారింది.... మీకు మరో గుర్తు కేటాయించాము అంటూ సమాచారం పంపించారు. మారిన గుర్తుతో ఫామ్ - 9 పంపించి మార్చుకోమని సూచన చేశారు. దీంతో అప్పటి వరకు తమకు కేటాయించిన గుర్తుతో ప్రచారం నిర్వహించుకున్న అభ్యర్థులు అయోమయం లో పడ్డారు. అప్పటి వరకు తాము ప్రచారం చేసిన గుర్తు బదులు మరొక గుర్తు రావడంతో పాత గుర్తు తో ప్రింట్ చేయించిన వాటిని పక్కన పెట్టి తిరిగి మరొకసారి కేటాయించిన గుర్తుతో ప్రచారం మొదలుపెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో రెండుసార్లు ఒకే అభ్యర్థి తమ గుర్తులు వేరువేరుగా చెబితే తమకు ఓట్లు ఎలా పడతాయి .? తాము మొదట ప్రచారం చేసిన గుర్తులకే వారు ఓటు వేస్తే మా పరిస్థితి ఏం కావాలి అని...? ఆవేదన చెందుతున్నారు.

సిర్సపల్లి క్లస్టర్ లోని నాలుగు గ్రామాలలో ఉన్న సర్పంచ్, పలు వార్డులకు చెందిన వార్డు సభ్యులకు ఇదే విధంగా జరగడంతో వారంతా బుధవారం హుజురాబాద్ లో జరిగిన ఎన్నికల అవగాహన సదస్సులో అధికారులకు మొరపెట్టుకున్నారు. కొంతమంది తమకు ఎవరు సమాధానం చెబుతారని అధికారులను ప్రశ్నించారు. ఇది ఆర్వో కు సంబంధించిన విషయం తమకు తెలియదని వారు సమాధానం చెప్పారు. ఎన్నికల విధులను నిర్వహించే అధికారులు ఎన్నికల నియమ, నిబంధనలు తూచా తప్పకుండా అమలు జరపాలి, కానీ నాలుగు గ్రామాలకు సంబంధించిన పలువురికి ఇలా గుర్తుల కేటాయింపు తప్పు చేయడం ఎంత వరకు సమంజసం అని పలువురు అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల విధుల విషయంలో రిటర్నింగ్ అధికారి అజాగ్రత్తగా ఉండడం పట్ల పలువురు అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తమకు కలిగిన అసౌకర్యం, అయోమయం ఎవరు తీర్చాలని వారు అంటున్నారు.



## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

మొదటి విడతలో గురువారం నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సప్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్,జడ్పీ సీఈవో శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## అంతా మా ఇష్టం...!

(మొదటి పేజీ తరువాయి..)

**అధికారి మామూలే:**

నగరంలోని ఒక ప్రముఖ వ్యాపార ప్రాంగణం ముందు ఉన్న ఫుట్ పాత్ వారి కార్యకలాపాలకు అడ్డంగా ఉందని అసలు ఎలాంటి అనుమతులు లేకుండా పూర్తిగా తొలగించేసి వారికి ఉపయోగపడే విధంగా దానిని తిరిగి నిర్మించారు... అయితే నిర్మించడం బాగుంది కానీ అసలు తొలగించడానికి వచ్చిన అనుమతులు ఏమిటని వార్త ప్రశ్నిస్తే నీళ్ల నములుతూ, ఇప్పుడు రండి అప్పుడు రండి అనుమతి పత్రాలు చూపిస్తాం అంటూ కాలయాపన చేస్తుండటం గమనార్హం.ఇదే విషయమై రెండు రోజులుగా ఉన్నతాధికారినీ కలిసేందుకు ప్రయత్నం చేస్తుండగా ఇప్పుడు రా అప్పుడు రా అంటూ కమిషనర్ నుకలవకుండా చేయడంలో ఉన్న మతలబు ఏంటి...?

**అధికారుల వింత కథ:**

చూసి చూడనట్లు వెళ్లే మంచి మంచి అధికారులు కార్పొరేషన్ పరిధిలో ఉండగా కాదేది కబ్జాకు అనర్హం అన్నట్టుగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి నగరంలో... జిల్లా ఉన్నతాధికారి పూర్తిస్థాయిలో పట్టణాన్ని అవినీతి రహిత, ఆక్రమణల రహిత పట్టణంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతుండగా కార్పొరేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.అసలు పనులు కొండెక్కినట్టే అంటూ అధికార వర్గాల్లోనే గుసగుసలు వినిపిస్తున్నట్లు సమాచారం... కనీసం కార్పొరేషన్ పరిధిలో జరిగే ఆక్రమణలు, అక్రమాలు కమీషనర్ దృష్టికి వెళ్లకుండా కొందరు అడ్డుపడుతున్నారనేచర్చ జరుగుతుంది. మరి సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి నగరంలో జరుగుతున్న ఆక్రమణలు, అక్రమాలు ఆపుతారేమో వేచి చూడాల్సిందే తప్ప, వారు మాత్రం పని చేసే ఉద్దేశం లేనట్టే ఉన్నట్టు కనిపిస్తుందని వినికిడి.

**విచిత్రం వారి సమాధానం:**

అసలు విషయం ఏంటంటే ఎన్క్రోచ్మెంట్ జరిగినట్టు, జరగనట్టూ అని సంబంధిత టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల అధిపతులను అడుగగా నాది కాదు వారిది, వారిది కాదు వీరిది అనే సమాధానాలు న భూతో న భవిష్యత్తు అనే విధంగా చెబుతూ తప్పించుకు తిరగటం గమనార్హం... ఇంకా విచిత్రం ఏంటంటే ఫుట్ పాత్ లు తవ్వేందుకు సంబంధిత అధికారులను కలిస్తే పర్మిషన్లు కూడా ఇస్తారంట... ఆ మాత్రం తవ్వడానికి అసలు టెండర్లు పిలవడం ఎందుకు అనేది స్మార్ట్ సిటీ ఎంత నిజమో అంత నిజమైన ప్రశ్న... కేవలం ఆఫీసులో కూర్చునే సమయంలో రోడ్డుమీదికి వెళ్లి ఎటు దిక్కులు చూడకుండా ఏదో ఒక పక్క చూసుకుంటూ వెళితే కావలసినన్ని ఆక్రమణలు అక్రమాలు కంటపడతాయి అయితే మరి రోడ్డు మీద వెళ్లేప్పుడు నిద్రపోతున్నారో, లేక ఏం చేస్తున్నారో కానీ కరీంనగర్లో ఎన్క్రోచ్మెంట్ లేదు అనే సమాధానం సాధారణం అయిపోయింది... మొత్తం మీద అధికార యంత్రాంగం పూర్తిగా కదిలితే తప్ప స్మార్ట్ సిటీ అనేది కలగానే ఉంటుంది తప్ప కలల నగరంగా మారదు అనేది మాత్రం వినడానికి చేదుగా ఉన్న ఖచ్చితమైన నిజం... ఇప్పటికైనా అధికారులు తమ పూర్తిస్థాయి అధికారాలను ఉపయోగించి నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది భవిష్యత్తు తరాల బంగారు నగరంగా మారుస్తారని ఆశిద్దాం..

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసింది

- రాబోయే బడ్జెట్‌లో ఆటో సంక్షేమ బోర్డు పెట్టకపోతే హైదరాబాద్‌లో మహాదర్నా

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు

- సిరిసిల్లలో ఆటో డ్రైవర్లకు ఇన్సరెన్స్ బాండ్ల పంపిణీ



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 10, ప్రభాతవార్త ః**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఆటో డ్రైవర్ల ఆత్మీయ భరోసా కార్యక్రమంలో బాగంగా కెటిఆర్ ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ బాండ్లను అందించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని ఆటో డ్రైవర్లకు పెండింగ్‌లో ఉన్న 1560 కోట్ల బాకినీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయకుంటే హైదరాబాద్‌లో మహాదర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఆటో అన్నలకు బిఆర్ఎస్‌కు ఉన్న అనుబందం కొత్తది కాదని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ ప్రాణాలకు తెగించి ఆమరణ దీక్ష చేసినపుడు రాష్ట్ర వ్యాప్తంగా కదిలిన సబ్బండ వర్గాల్లో ఆటో డ్రైవర్లు కూడ ముందుండి పోరాటం చేశారని చెప్పారు. కెసిఆర్‌కు మద్దతుగా ర్యాలీలు తీసి నిలబడ్డారని గుర్తు చేశారు. కేవలం ఆటో అన్నలకే కాకుండ రాష్ట్రంలోని సుమారు ఆరు నుంచి ఏడు లక్షల వరకు ఆటో కార్మికులకు అడగకుండానే మ్యానిఫెస్టోలో పెట్టకుండానే ఓట్ల కోసం దొంగ మాటలు చెప్పకుండానే ఐదు లక్షల ప్రమాద భీమాను కెసిఆర్ కల్పించారని తెలిపారు. కెసిఆర్ రైతు భీమాను తెచ్చి ఆదర్శంగా నిలిచారని అలాగే డ్రైవర్లకు, నేతన్నలకు, గీతన్నలకు భీమా ఇచ్చిన నాయకుడని పెర్కొన్నారు. అసంఘటిత రంగంలోని సుమారు 13.5 లక్షల మందికి ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని కెసిఆర్ కల్పించారని కెటిఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో మార్పు మార్పు అంటూ జరిగిన మోసం ఎలా ఉంటుందో రెండు సంవత్సరాల్లో ప్రజలకు అర్థమైందన్నారు. రైతులు, యువత, మహిళలు సహ అందరినీ 420 హామీలు ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ విషయంలో అబద్దాలు చెబుతూ దేవుండ్లపై అబద్ధపు ఒట్లు పెడుతూ మోసం చేశారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వ హయంలో మంచిగా దర్జాగా బతికిన ఆటో డ్రైవర్ ముష్రత్ అలీ నేడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల వలన రెండు ఆటోలు అమ్ముకుని కిరాయి ఆటో నడుపుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. నెలకు వెయ్యి చొప్పున ఆటో డ్రైవర్లకు ఇవ్వాల్సిన మొత్తాన్ని రెండెడ్లలో లెక్క కడితే రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లందరికి కాంగ్రెస్ ప్రభుత్వం కోట్ల అప్పు పడి ఉందని చెప్పారు. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రెండెడ్లలో వేల బాకీ ఉన్నారని వారికి భీమా సౌకర్యం కల్పిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అది కూడ ఊడగొట్టిందన్నారు. రాష్ట్రంలో 162 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న అన్ని రకాల వాహనాల డ్రైవర్లకు సంక్రాంతిలోపు భీమా కల్పిస్తామని కెటిఆర్ భరోసా ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల వరకు రాష్ట్ర ప్రభుత్వం అటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు పెట్టకుంటే ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోనే మహాదర్నా పెద్దఎత్తున ఆటో అన్నలతో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆత్మహత్య ఆటో డ్రైవర్ల కుంటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి లక్ష్మీనరసింహారావు, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, నాయకులు న్యాలకొండ అరుణ, తుల ఉమ, గూడూరి ప్రవీణ్, ఆకునూరి శంకరయ్య, టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సిద్దం వేణు, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు రాంబాబు, అల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**
**ఎన్నికలు నిర్వహణకు 843 మంది పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు.**





**కోరుట్ల ,మెట్ పల్లి, ప్రభాతవార్త :** జిల్లాలో జరుగుతున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. భీమారం, కోరుట్ల, మెట్ పల్లి లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను అదనపు ఎస్పీ తో కలిసి బుధవారం సందర్శించారు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదే స్ఫూర్తితో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహిస్తామని అన్నారు. మొదటి విడతకి సంబంధించి 1172 పోలింగ్ కేంద్రాల లో పోలింగ్ జరుగుతుందని, దీనికి సంబంధించి 843 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని, 46 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేశామన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి , డిఎస్పీలు వెంకటరమణ,రాములు, సి.ఐలు ,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.




## జిల్లా పరిషత్ గర్ల్స్, బాయ్స్ హై స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్


**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, భవిష్యత్ లక్ష్యాలు, స్కూల్ పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికలు కులం, మతం ఆధారంగా జరగకూడదని, అభివృద్ధి, ప్రగతి కోసం జరగాలని విద్యార్థులను ప్రేరేపించారు.విద్యార్థులు చదువుకుని మంచి నాలెడ్జ్ సంపాదించాలని, భవిష్యత్తు బలంగా నిర్మించాలని సూచించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కావద్దని, ధైర్యంగా పట్టుదలతో రాసి మంచి ఫలితాలు సాధించ వచ్చన్నారు. కోరుట్లలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తనవంతు సహాయం, కొత్త సౌకర్యాల కల్పన, అవసరమైన వసతులపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**పోలింగ్ బూత్ లకు తరలివెళ్లిన అధికారులు**
**పటిష్ట బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహణ**





**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిర్వహణలో భాగంగా ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బూత్ లెవల్ అధికారులకు బ్యాలెట్ పత్రాలు బ్యాలెట్ బాక్స్ ల ను అప్పగించి ఆయా బూత్ వారిగా పోలీస్ బందోబస్తు మధ్య తర లించారు. కోరుట్ల మండలంలో మొత్తం 3జోన్ లు, 9 రూట్లు, 15 మంది రిటర్నింగ్ అధికారులు, 152 మంది పిఒలు, 243మంది ఏపీవోలను నియమించారు. కోరుట్ల మండలంలో మొత్తం పురుషులు 14723, మహిళలు 16520 లతో మొత్తం 31243 ఓటర్లు ఉన్నారు. కోరుట్ల మండలంలో మొత్తం 15మంది సర్పంచ్, 152 మంది వార్డ్ మెంబర్లు పోటీలో ఉండగా ఇందులో 32 వార్డ్ మెంబర్స్ ఏకగ్రీవం అయ్యాయి. 15మంది సర్పంచులతో పాటు 120 వార్డ్ సభ్యులకు ఎన్నిక నిర్వహణ జరుగనుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం గ్రామాల్లో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## కోరుట్ల డిపో నుండి అయ్యప్ప శబరి మల యాత్ర కు బస్ బుకింగ్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ అంబటి శ్రీనివాస్ అయ్యప్ప గురుస్వామి(ఆయ్యప్ప ఆలయ అధ్యక్షులు) గారి ఆధ్వర్యంలో కాసు క్రాంతి, శ్రీ రాముల శ్రీనివాస్ గురుస్వాముల బృందం తో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ టీ.జి.ఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో సేవలు చాలా అద్భుతము అని, మంచి మెరుగైన డ్రైవర్లు ను ఇస్తామని మంచి నాణ్యమైన బస్సుల ను అందిస్తామని శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా, సుఖ వంతంగా ఉంటుందన్నారు. ఇదివరకు శబరిమల యాత్రకు తీసుకువెళ్లిన అయ్యప్ప స్వాములు క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చారని అలాగే పుణ్యక్షేత్రాల సందర్శనకు, శబరిమల యాత్రకు బస్సులు బుక్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మరిపెల్లి రవి గౌడ్, ముంజ నాగేష్ గౌడ్, కల్లూరు సాయి కుమార్, గట్ల కేధర్, ఆఫీస్ సూపర్డెంట్ గంగారం , డిప్యూటీ సూపర్డెంట్ ఫైనాన్స్ బాబు, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ షాధిక్ అలీ, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్, బస్సు పాస్ ఇంచార్జ్ రమేష్ మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు నాసాకిట్ల పంపిణీ

**కోరుట్ల, ప్రభాతవార్త :**




కోరుట్ల పట్టణంలోని సాయిరాం పుర కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో 22 మంది విద్యార్థులకు నాసా కిట్లను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అందజేశారు. ప్రతి సంవత్సరం అమెరికా నాసా వారిచే నిర్వహించే అంతరిక్షంలో జీవించడం ఎలా అనే అంశంపై 22 మంది విద్యార్థులు ఈ సంవత్సరం అందులో పాల్గొనగా, వారికీ నాసా కిట్లను విద్యార్థులకు పంపిణీ చేసి అంతరిక్ష పరిశోధనల్లో మనం అగ్రగమిగా ఉండాలని విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రాజశేఖర్, సి బ్యాచ్ ఇంచార్జ్ అనిల్, ప్రైమర్ ఇంచార్జ్ఉమారాణి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ ఉషారాణి నాసా ఇంచార్జ్ మురళి, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, ప్రభాతవార్త :**




కోరుట్ల పట్టణానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్ గౌడ్, గోడీకే హర్షవర్ధన్, పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త నయీం కూతురు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు. ఆయన వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, మాజీ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలున్నారు.

# హోరాహోరీగా సర్పంచ్ పోరు

### ఐదుగురు అభ్యర్థుల హస్తక్షేపంతో గ్రామ రాజకీయం కుదేలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామ సర్పంచ్ ఎన్నిక ఈసారి సాధారణ పోటి కాదనే విషయం ప్రచారం మొదలైన రెండో రోజే స్పష్టమైంది. పిడుగు ప్రభాకర్ రెడ్డి, ఏలేటి నర్సింహారెడ్డి, గడ్డం జీవన్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, బింగి మనోజ్ కుమార్!!ఈ ఐదుగురు అభ్యర్థులు బరిలో నిలవడంతో గ్రామ రాజకీయాలు ఒక్కసారిగా చురుగ్గా కదిలాయి. ఒక్కో వర్గం ఒక్కో అభ్యర్థిని పట్టుకుని పనిచేస్తుండగా.. పాత వైరం, కొత్త వ్యూహాలు, అంతర్గత కూటములు ఎన్నికలను మరింత ఉత్కంఠభరితంగా మార్చేశాయి.ప్రభాకర్ రెడ్డితో ప్రారంభిస్తే ఆయన గ్రామంలో ఉన్న పాత నెట్‌వర్క్, పెద్దల అనుబంధం, కుటుంబ పేరు వంటి బలాలు ఆయనను ముందంజలో నిలబెడుతున్నాయి. ఇళ్లకో, కుటుంబాలకో ఆయనకు ఉన్న సంబంధాలు ఇప్పటికీ ప్రభావం చూపుతున్నాయి. అయితే ప్రత్యర్థులు కూడా అతన్ని ఓడించేందుకు ఏకాభిప్రాయం ఏర్పరుచుకుంటున్న వర్గాలుగా ఏర్పడి "ఆధిపత్యం ఒకేచోట ఎందుకు?" అన్న ప్రచారంతో ప్రభాకర్ బలమైన వార్డుల్లో 'అడ్డు ఓటు' వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.ఇదిలా ఉండగా నర్సింహారెడ్డి నిశ్శబ్ద ప్రచారంతో ముందుకు సాగుతున్నాడు. పెద్దలకు దగ్గరగా ఉండటం, ఎవరికీ విరోధం లేకుండా నడుచుకోవడం ఆయనకు ప్లస్ పాయింట్. గ్రామంలో పెద్దవాళ్లు, సాంప్రదాయ ఓటర్లు ఆయనను నమ్మకస్తుడిగా భావిస్తున్నారు. అయితే యువత వర్గం ఆయనలో పెద్ద మార్పులకన్నా 'సేఫ్ లీడర్'గానే చూస్తుండటం కొంతమేర ఆయనకు నష్టంగా మారే అవకాశముంది.కానీ గ్రామంలో అత్యంత వేగంగా బేస్ పెంచుకుంటున్న అభ్యర్థి జీవన్ రెడ్డే. యువత, కార్మిక వర్గం, మొదటి ఓటర్లు ఆయనకు బలమైన మద్దతు ఇస్తున్నారు. ప్రచారం వేగం, సమస్యలపై నేరుగా మాట్లాడు తీరులో ఆయన స్పష్టమైన ప్రచార శైలిని కొనసాగిస్తున్నారు. అయితే గ్రామ పెద్దలలో కొందరు ఆయన దూకుడును జాగ్రత్తగా గమనిస్తూ ఉండటంతో యువత–పెద్దలు మధ్య ఓటు విభజన ఆయన రేసును ఎంతో ప్రభావితం చేసే అవకాశముంది.తిరుపతి రెడ్డి శాంత స్వభావం, స్థిరమైన వ్యక్తిత్వం, మహిళా సంఘాల నిశ్శబ్ద మద్దతుతో రేసులో సైలెంట్ స్ట్రాంగ్ క్యాండిడేట్‌గా ఎదుగుతున్నారు. ఎక్కువగా ప్రచార హడావుడి చేయకపోయినా.. తమవైపు మొగ్గు చూపుతున్న కొన్ని కీలక కుటుంబాలు ఆయనకు బలమైన వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. ఆయన రేసులో కనిపించే ప్రశాంతత.. అసలు బలం కప్పి ఉంచిన వ్యూహం అన్న అభిప్రాయాలు కూడా గ్రామంలో వినిపిస్తున్నాయి.మనోజ్ కుమార్ యువతను ఆకట్టుకునే హై ఎనర్జీ ప్రచారంతో ముందుకెళ్తున్నారు. కొత్త ఆలోచనలు!!కొత్త వాగ్దానాలతో మంచి చర్చనీయాంశం అయ్యారు. అయితే అనుభవం తక్కువ అన్న అంశాన్ని ప్రత్యర్థులు తీవ్రంగా ప్రయోగిస్తున్నారు. పెద్దలు, మధ్యవయసు వర్గాలు ఆయనను పరీక్షించాలా లేక అవకాశమివ్వాలా అన్న సందిగ్ధంలో ఉండటంతో ఆయన ప్రచారం ఇంకా పటిష్టంగా, మరింత వ్యూహాత్మకంగా సాగుతోంది.గ్రామంలో కుల సమీకరణలు, కుటుంబ రాజకీయాలు, మహిళా సంఘాల నిర్ణయం, యువత ఆగ్రహం అన్నీ ఈ సారి సర్పంచ్ రేసును ఎవరూ ఊహించని స్థాయికి తీసుకెళ్లాయి. ఒక్కో అభ్యర్థికి ఒక్కో బలం ఉన్నప్పటికీ.. చివరి 48 గంటలు, రాత్రివేళ జరిగే ఇంటింటి ప్రచారం, పెద్దల రహస్య సమావేశాలు ఇవన్నీ గెలుపును పూర్తిగా మార్చగల అంశాలుగా మారాయి.కొడిమ్యాల సర్పంచ్ ఎన్నిక ఇప్పుడు ఏ అభ్యర్థి వైపుకీ పూర్తిగా మొగ్గు చూపని"ఓపెన్ రేస్"గా మారింది.అసలు ప్రజా తీర్పు ఎవరి వైపేనా నిలవబోతోందో.. గ్రామం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

---

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో మరింత అభివృద్ధి

### పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండలంలోని వడ్కాపూర్,వెంకట్రావుపల్లి,కుమ్మరికుంట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా గ్రామాల్లో బుధవారం రోజున ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థుల బ్యాలెట్ నమూనాలతో ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఓటర్లను ఓటు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు.గత 10 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో వడ్కాపూర్,వెంకట్రావుపల్లి,కుమ్మరికుంట గ్రామాల్లో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు.అలాగే రైతులు పండించిన వరి ధాన్యం కటింగ్ చేసి జూలపల్లి మండల రైతులను మోసం చేసిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వనిది,వారి నాయకులది అని విమర్శించారు.అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు,సంక్షేమ పథకాల పట్ల, ప్రజలు సంతోషంగా ఉన్నారని అలాగే పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కానీ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం,ఉచిత కరెంట్,సన్న బియ్యం,సన్న వడ్లపై బోనస్,కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు,రెండు లక్షల రుణమాఫీ,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు వీటితో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఒరుగంటి రవీందర్ రావు,ఈర్ల స్వామి, దారబోయిన నర్సింగ్ యాదవ్,శాతాల్ల కాంతయ్య,కోరేపు సంపత్,వేల్పుల లింగయ్య,జెట్టి సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పలు గ్రామాల ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

---

# ఉప సర్పంచ్ పదవికి పెరిగిన డిమాండ్

### జోరుగా వార్డు సభ్యులతో బేరాలు

కోనరావుపేట ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు ఉప సర్పంచ్ పదవికి కూడా తీవ్ర డిమాండ్ నెలకొంది. రిజర్వేషన్లు కలిసిరాని చోట్ల, వార్డు మెంబర్‌గా గెలిచి ఉప సర్పంచ్ పదవి దక్కించుకోవాలని ఆశావహుల ప్రయత్నిస్తున్నారు పంచాయతీ నిధులు, బిల్లుల చెల్లింపుల్లో సర్పంచ్, సెక్రటరీతో పాటు ఉప సర్పంచ్‌కు కూడా 'జాయింట్ చెక్ పవర్' ఉండటమే దీనికి ప్రధాన కారణం. మేజర్ పంచాయతీల్లో ఈ పదవి కోసం రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఖర్చు చేసేందుకు కూడా వెనకాడటం లేదు వార్డు సభ్యులను తమ వైపు తిప్పుకోవడానికి భారీగా నగదు ఆఫర్లు కూడా ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కొన్ని గ్రామంలో ఇప్పటికే ఉపసర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులకు డబ్బులు ఇచ్చి గెలిపించే దిశలో ఉన్నారు సర్పంచ్ అభ్యర్థితో పాటు ఉపసర్పంచ్ అభ్యర్థి కూడా వార్డు సభ్యుల గెలుపు కోసం ప్రచారాలు చేస్తున్నారు కొన్ని గ్రామాలలో ఉపసర్పంచ్ అభ్యర్థులు కూడా పోటాపోటీగా ఖర్చు పెడుతూనారు



---

# నేడే మొదటి విడత ఎన్నికలు

**7 మండలాల్లో 122 గ్రామపంచాయతీలు**

**1172 వార్డులు నలుగురు సర్పంచులు 349 వార్డులు ఏకగ్రీవం**

**118 గ్రామపంచాయతీలకు, 823 వార్డులకు ఎన్నికలు**

**843 మందితో పోలీస్ సిబ్బందితో ఎన్నికల బందోబస్తు**

**ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్**

**అనంతరం ఓట్ల లెక్కింపు**

**అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నిక**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




సర్పంచ్, వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థులు హోరాహోరీ ప్రచారాలతో పాటు పలు వాగ్దానాలు ఓటర్లను మచ్చిగా చేసుకోవడానికి బాండు పేపర్లు రాసి ఇవ్వడంతో పాటు అనేక హామీలు ఇవ్వగా ఓటార్లు వారి అభిప్రాయాన్ని ఓట్ల రూపంలో వ్యక్తం చేసి ఎవరినో ఒకరిని గెలిపించనున్నారు. అభ్యర్థులు మాత్రం నేనే గెలుస్తాను నాకే ఓటు వేసి గెలిపిస్తారూ అంటూ ఓటర్ల మీద గట్టి నమ్మకంతో సర్పంచులు వార్డు సభ్యుల అభ్యర్థులు గట్టి నమ్మకంతో ఉన్నారు. కాగా జగిత్యాల జిల్లాలో 20 మండలాల్లో మూడు దాపాలుగా ఎన్నికలు జరగనున్నవి. కాగా జిల్లాలో 385 గ్రామ పంచాయతీలు ఉండగా 3536 వార్డులు ఉన్నాయి. జిల్లాలో 6072 63 మంది ఓటర్లు ఉన్నారు.ఈనెల 11 మా మొదటిదప ట్ల నియోజకవర్గంలోని కోరుట్ల ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మెట్పల్లి వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి భీమారం కథలాపూర్ మండలాలలో నిర్వహించనున్నారు. కాగా మొదటి విడత నిర్వహించే ఎన్నికలలో 122 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 4గురు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే 11 72 వార్డులు ఉండగా 349 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 118 గ్రామపంచాయతీలకు , 823 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాగా మొదటి విడతలో 941 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహించనున్నారు. కాగా మొదట నిర్వహించే ఎన్నికలలో మేడిపల్లి మండలంలో 24251 మంది, భీమరం మండలంలో 17,577, కథలాపూర్ మండలంలో 37,724 మంది, కోరుట్ల మండలంలో 31 243 మంది మెట్పల్లి మండలంలో 36,866 మంది ఇబ్రహీంపట్నం మండలంలో 31 383 మంది మల్లాపూర్ మండలంలో 41 103 మంది ఓటర్లు ఉన్నారు. కాగ ఎన్నికల నిర్వహణకు ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 843 మంది పోలీస్ సిబ్బందినీ నియమించారు. కాగా సర్పంచ్ వార్డు సభ్యులకు పోటు చేసిన అభ్యర్థులు గత పది రోజుల నుండి వారి వారి గెలుపుకై అహర్నిశలు శ్రమించడంతోపాటు మద్యం విందులు పలు హామీలు గెలిస్తే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని బాండ్ పేపర్ల మీద పలు వాగ్దానాలు రాసి ఇవ్వడంతో పాటు మహిళా సంఘాలకు కుల సంఘాలకు గెలిచిన వెంటనే నూతన భవనాలు కట్టిస్తామని అనేక హామీలు ఇవ్వగా దంతోపాటు ప్రతిరోజు ఓటర్ల ఇండ్లలోకి అనేకసార్లు వెళ్లి ఓట్లు అభ్యర్థి ంచడం జరిగింది. కానీ ఓటర్లు మాత్రం ఎవరికీ ఓటు వేసి గెలిపిస్తా రో అని భ్యర్థులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వేచి చూస్తున్నారు.కాగా నేడు గురువారం నిర్వహించే మొదటిదాప ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు అనంతరం ఓట్ల లెక్కింపు చేసిన అనంతరం సర్పంచులు వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపు ఓటమి తెలిపి అనంతరం వార్డు సభ్యుల నుండి ఒకరిని ఉపసర్పంచిగా ఎన్నుకోవడం తోపాటు గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువ పాత్రలు ఎన్నికల అధికారులు అందజేయనున్నారు.

---

### ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

# -డీసీపీ రాజమహేంద్రనాయక్

**రఘునాథపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీలో తొలివిడత పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ కోరారు. బుధవారం సాయంత్రం రఘునాథపల్లి మండలకేంద్రంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నమ్మకం పెంపొదించడంతోపాటు శాంతి భద్రతలను కాపాడడానికి, చట్టవ్యతిరేక చర్యలను అరికట్టడానికి ఫ్లాగ్ మార్చ్ ఎంతో ముఖ్యమన్నారు.

# నేడే తొలి విడత పోలింగ్

## పోలింగ్ కేంద్రాలకు తరలిన పోలింగ్ సామాగ్రి సిబ్బంది

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పటిష్ట చర్యలు

అభ్యర్థుల భవి తల్యం తేలేది నేడే:

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 10:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం నేడు తొలి విడత ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం చేయడంతో మండల కేంద్రంలో ఎన్నికల కోలాహలం నెలకొంది. బుధవారం రోజునే అధికారులు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రిని సంబంధిత అధికారులకు అందజేసి వారి వారి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. 2గంటల తర్వాత నుండి ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభం అవుతుందని అధికారులు వెల్లడించారు. ఎట్టకేలకు 13 రోజుల ఎన్నికల ఉత్కంఠకు నేడు



తెరపడనుంది. ములుగు జిల్లాలో ఏ గ్రామపంచాయతీలో లేని ఉత్కంఠ ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీలో నెలకొంది. అధికార ప్రతిపక్ష పార్టీలు హోరా హోరీగా తలపడుతుండటంతో ఈ ఎన్నిక చర్చనీయాంశంగా మారింది, అధికార కాంగ్రెస్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్, ప్రతిపక్ష బీఆర్ఎస్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మీ నరసింహారావు లు పోటాపోటీగా ప్రచారం నిర్వహించి ఎవరికి వారే తమదే గెలుపుని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అభ్యర్థుల భవితల్యం నేడే తేలనుంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు.



# అభివృద్ధి కోసం..ఆశీర్వదించి, మెజార్టీతో గెలిపించండి.

..సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మీకి అడుగడుగునా నీరాజనాలు...

..బిఆర్ఎస్ శ్రేణులు, మహిళలతో ఇంటింట ప్రచారం.



**చిట్యాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** చిట్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన తౌటమ్ లక్ష్మి అంతయ్య ఇంటిట ప్రచారాన్ని బుధవారం ముమ్మరం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేయడానికి తనను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఇంటింటా ప్రచారానికి వెళ్లిన తౌటం లక్ష్మీ అత్తయ్య, వారి కుమారుడు తౌటం నవీన్, కోడలు జ్యోతి లకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి నుదుట తిలకం దిద్దుతున్నారు. అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని దీవెనలుస్తూ అడుగడుగున నీరాజనాలు



పలుకుతున్నారు. బిఆర్ఎస్ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రచార కార్యక్రమాల్లో దూసుకుపోతున్నారు. చిరు వ్యాపారం నుండి ఎన్నో ఒ డుదుడుకులను అధిగమించి,ఆర్థికంగా బలపడిన కుటుంబం తనదని పేర్కొన్నారు. , గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. దశాబ్దాల కాలంగా, గ్రామస్తుల కళ గా నిలిచిన రామాలయ నిర్మాణానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. పోచమ్మ దేవాలయం నుండి చలి వాగు వరకు వెళ్లే స్మశాన వాటిక దారిని సీసీ రోడ్డు వేస్తామని స్పష్టం చేశారు. గ్రామంలో అపస్క ృతంగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రజాసేవలో పునరంకితం అవుతామని పునరుద్ఘాటించారు. ప్రజాసేవ చేయడానికి తమకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, నాయకులు పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, బుర్ర శ్రీధర్, వేణు వంక శ్రీదేవి, సరోజన, లక్ష్మి, బిఆర్ఎస్ శ్రేణులు , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొర్లవీడులో కాంగ్రెస్ అభ్యర్థి ముమ్మర ప్రచారం

**భూపాలపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు దూసుకుపోతున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయా గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తమ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి దిశగా గ్రామాన్ని పయనించుటకు కృషి చేస్తామని వాగ్దానం చేస్తున్నారు. ఇందులో భాగంగా భూపాలపల్లి రూరల్ మండలంలోని గొర్లవీడు గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో సర్పంచ్ బరిలో నిలిచిన రామినేని తులసి రవీందర్ గత కొద్ది రోజుల నుండి ప్రచారాన్ని విస్తృతం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని ఓటర్లకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గత పది ఏళ్లపాటు కొనసాగిన టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి పట్ల దృష్టి



సారించకపోవడంతో పాటు అభివృద్ధి నిధులను విడుదల చేయనందున అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వివరించడం జరుగుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సర్పంచ్ గా గెలిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించుటకు కృషి చేస్తామని రామినేని తులసి రవీందర్ హామీ ఇస్తున్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు నలిమెల సదానందం రామ్మేని భార్గవి, చాట్ల రవికుమార్ రాజిరెడ్డి మోతే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## అయ్యప్ప స్వామి మహపడిపుజ మహోత్సవం

అయ్యప్ప స్వామికి విశిష్ట పూజలు.

నారికేళం ,దర్మదడం స్వీకరించిన అవుట్ల లక్ష్మణ్





**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** పటణం లోని అయ్యప్ప స్వామి ఆలయం లో ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి గ్రామనికి చెందిన అవుట్ల లక్ష్మణ్ బుధవారం అయ్యప్పస్వామి దేవలయం లో 18 వ సారి మాలదారణ చేసుకుని అలయం లో బుదవారం మహపడిపుజను చేసుకోగ గురుస్వామి సౌడల వినోద్ కరకములచే గణపతి ,సుబ్ర హ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.18 వ దిక్ష సందర్భంగా ముద్రవాడి(దర్మదడం),కొబ్బరి చెట్టును స్వికరించారు. పూజా కార్యక్రమం అనతరం గురు సన్మానం జరిగింది.పుజ కార్య క్రమలలో అలయ వ్యవస్థాపకులు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు,ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు,బిజెపి నాయకులు డాక్టర్ చిట్నేని రఘు,నాయకులు జువ్వాడి కృష్ణ రావు,కోమిరెడ్డి విజయ్ అజాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్,అలయకార్యనిర్వహహణ కమిటీ అధ్యక్షుడు గంగుల వివేక్,అలయ గురుస్వామి మంత్రి అంజయ్య, అలయకమిటి అధ్యక్షుడు దోమ్మటి ప్రవిణ్,అలయకమిటి ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్,బసెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపేట సర్పంచ్‌కు డాక్టర్ రఘు సన్మానం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**



మెట్ పల్లి మండలంలోని చింతలపేట గ్రామ సర్పంచ్ గా తోట్ల చిన్నయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని బుధవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో చిన్నయ్య యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏలేటి నరేందర్ రెడ్డి, ఈశ్వర్ నగర్ మాజీ సర్పంచ్ తుకారం గౌడ్, ఇందూరి సత్యం, గిన్నెల శ్రీకాంత్, రాజిరెడ్డి, భూమేష్, సత్యం బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల దినం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ చైర్మన్ మొహమ్మద్ అసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో,అంగన్ వాడి కేంద్రము,బస్ స్టాండ్ ఆవరణలో బుధవారం రోగులకు, చిన్నారులకు పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ మండల అధ్యక్షులు కాసుపాక శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు దొడ్ల దేవేందర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పినికాశి మనోహర్,సోషల్ మీడియా మండల ఇంచార్జ్ బ్రహ్మచారి,జాయింట్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల బరిలో దివ్యాంగుడు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని ఓబుళాపురం గ్రామానికి చెందిన సమ్మెట సతీష్ అనే దివ్యాంగుడు గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచి తమ ఆత్మ విశ్వాసం పెంచుకున్నాడు.గ్రామములో మొత్తం పది వార్డులుండగా రెండవ వార్డు అభ్యర్థిగా బరిలో నిలిచారు.పూర్తిగా నడవలేని స్థితిలోఉన్న వార్డు అభ్యర్థి సతీష్ వికలాంగత్వం దేనికి అడ్డురాదనే మొక్కవోని పట్టుదలతో తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నాడు.తనకున్న మూడు చక్రాల బండి ద్వారా ప్రచారానికి వెళ్లి ప్రతి ఇంటిలోఉన్న ఓటరును అభ్యర్థిస్తున్నాడు.ఈ సందర్బంగా సతీష్ మాట్లాడుతూ వార్డు సభ్యునిగా గెలిపిస్తే అన్ని రకాలుగా వార్డును ప్రగతి పథములో నడిపిస్తానని హామీ ఇస్తూ ప్రచారం కొనసాగిస్తున్నాడు.మరి ఓటరు దేవుళ్ళ తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.






## కేటీఆర్ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీమంత్రి కేటీఆర్ వాహనాన్ని పోలీసులు,ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు.సిరిసిల్ల నియోజకవర్గ పర్యటనకు వచ్చిన కేటీఆర్ ను జిల్లెల్ల చెక్ పోస్ట్ వద్ద కేటీఆర్ వాహనాన్ని గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీ చేశారు.వాహనాల తనిఖీకి మాజీ మంత్రి కేటీఆర్ సహకరించారు.

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**అదనపు న్యాయమూర్తి బి.అపర్ణా దేవి**

**.ప్రభాతవార్త సుబేదారి:“**




అంతర్జాతీయ మానవ హక్కుల రోజు“ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ మరియు హ్యూమన్ రైట్స్ అడ్వకెసి అడ్వైసరీ సంయుక్తంగా న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు జ్యోతి ప్రజ్వలన చేసి, మాట్లాడుతూ “మానవ హక్కుల రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మానవాళికి సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం అనే విలువలను బలపరచిన రోజు. ఈ రోజును ప్రతి సంవత్సరం మనం గుర్తు చేసుకోవడం యొక్క ప్రధాన ఉద్దేశ్యం సమాజంలోని ప్రతి మనిషికి హక్కులు, స్వేచ్ఛలు, న్యాయం చేరేలా కృషి చేయడం అని తెలిపారు.మానవ హక్కులు అంటే మతం, కులం, వర్ణం, లింగం, ఆర్థిక స్థితి ఎలా ఉన్నా –ప్రతి మనిషి పుట్టుకతోనే పొందే హక్కులు.జీవన హక్కు, విద్య హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ, సమానత్వం – ఇవన్నీ మానవ హక్కుల పునాది సూత్రాలు అని తెలిపారు.న్యాయవ్యవస్థ పాన్యాయమూర్తులుగా, న్యాయవాదులుగా, న్యాయవ్యవస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిరక్షకులు అని తెలిపారు.“న్యాయం ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలి అని ఈ సందర్భంగా తెలిపారు.”ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ట్రిబ్యునల్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ“మన రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా న్యాయం అందించే ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా, మరియు అందరికీ అందుబాటులో ఉండేలా పనిచేయడం మన బాధ్యత అని తెలిపారు.వరంగల్ జిల్లా మూడవ అదనపు న్యాయమూర్తి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ “స్త్రీలపైన, బాలలపైన హిందళితుల, వెనుకబడిన వర్గాల మీద వివక్ష, సైబర్ నేరాలు, ట్రాఫికింగ్, వృద్ధుల, కార్మికుల, వికలాంగుల హక్కుల నిరక్ష ్యంఇవన్నీ మనం న్యాయపరంగా, సామా జికంగా, నైతికంగా ఎదుర్కోవాల్సిన సవాళ్లు.మన అందరి బాధ్యమానవ హక్కులను కేవలం చట్టపుస్తకాల్లో కాకుండా ప్రతిదిన జీవితంలో ఆచరణలో పెట్టాలి అని తెలిపారు.న్యాయవ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, ప్రభుత్వం, ప్రజలందరూ కలిసినప్పుడే మానవ హక్కులు రక్షి ంచబడతాయి అని తెలిపారు.“పేదరికం కారణంగా విద్య, వైద్యం అందక నిరక్షరాస్యత తమ బాల్యాన్ని బాలకార్మికులుగా మార్చుకోరాదని న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి వారు అక్షరాస్యులుగా, వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవచ్చునని తెలియజేశారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు కోర్టులే కాకుండా మానవ హక్కుల కమిషన్ లు కూడా కృషి చేస్తున్నాయని తెలియజేశారు. ఎటువంటి న్యాయ సలహాల కైననూ న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయపరంగా లబ్ధి పొందాలని తెలియజేశారు.మానవ హక్కుల పరిరక్షణకు అంకిత భావంతో పనిచేస్తేనే న్యాయం నిజమైన అర్థాన్ని పొందుతుంది అని వరంగల్ హనుమకొండ జిల్లాల కార్యదర్శులు ఏ.ప్రదీప్ జి.రామలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్,హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ మెంబర్ భైరపాక.జయాకర్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలస.సుధీర్, హ్యూమన్ రైట్స్ అడ్వకేసి అడ్వైజరి సత్య, కొంగర అనీల్ కుమార్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.వరంగల్ జిల్లా బార్ ప్రెసిడెంట్ సుధీర్ మాట్లాడుతూ “మానవ హక్కుల విలువలను మనం కాపాడుదాం, సమాజాన్ని మరింత న్యాయసమ్మతంగా, సమానత్వంతో నిండినదిగా తీర్చిదిద్దుదాం అని తెలిపారు.

## పల్లెల్లో ఎన్నికల జ్వరం

**హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 11.**

తెలంగాణ పల్లెల్లో ప్రస్తుతం ఎన్నికల వేడి తీవ్ర స్థాయికి చేరుకుంది. పోలింగ్‌కు ఇంకొన్ని గంటలే మిగిలి ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల ప్రచారం కొత్త మలుపు తిరిగి, ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు వేగంగా ముందుకెళ్తున్నాయి. గ్రామీణ రాజకీయాల్లో సాధారణంగా కనిపించే గుట్టుచప్పుడు కాకుండా జరిగే ప్రలోభాల ప్రక్రియ ఈసారి మరింత పతాక స్థాయికి పెరిగిపోయింది. ముఖ్యంగా సర్పంచ్ పదవుల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు వార్డు స్థాయిలో ప్రత్యేక బాధ్యులను నియమించి, ఓటర్లకు నేరుగా చేరుకునే వ్యూహాలను అమలు చేస్తున్నారు. డబ్బు, మద్యం వంటి ఆకర్షణలు గ్రామాల్లో మరింత కదలిక తెచ్చాయి. పోలీసుల తనిఖీలు ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల ఈ చర్యలు రహస్యంగా, ఎలాంటి ఆధారాలు లేకుండా జరుగుతున్నాయి.ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమవుతుండడంతో అభ్యర్థులు ఏ ఒక్క ఓటును కోల్పోకుండా మద్దతును సంపాదించడానికి భారీ ఖర్చులకు వెనుకాడటం లేదు. ముఖ్యంగా ఒక అభ్యర్థి ఎంత ఇస్తే, మరొకరు దానికంటే ఎక్కువ ఇవ్వడం ద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకునే రాజకీయ చతురత మరింత తీవ్రరూపం సంతరించుకుంది. మహిళలు, యువత, వలస కార్మికులు, ప్రత్యేక సామాజిక వర్గాలు మొదలైన ప్రతి వర్గం ఓట్లను లక్ష ్యంగా చేసుకుంటూ గుంపుల వారీగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కొన్నిచోట్ల ఆన్‌లైన్ ద్వారా నేరుగా ఓటర్ల బ్యాంక్ ఖాతాలకు డబ్బు జమ చేయడం వంటి పద్ధతులు కూడా బయటపడుతున్నాయి. పోటీ ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ఓటుకు రూ.2 వేల నుండి రూ.2,500ల వరకు ఇవ్వడం, కుటుంబంలో ఓట్ల సంఖ్య ఆధారంగా రూ.4 వేల నుండి రూ.5 వేల వరకు పంపిణీ చేయడం జరిగిపోతోంది. ఈ పరిస్థితుల వల్ల చాలా పల్లెల్లో మద్యం బాటిళ్లు, చికెన్ ప్యాకెట్లు ఇళ్ల వద్దకు చేరుకోవడంతో గ్రామాలు పూర్తిగా ఎన్నికల సందడిలో మునిగిపోయాయి ముఖ్యంగా పెద్ద గ్రామపంచాయతీల్లో ప్రచారం ఖర్చులు, డబ్బు పంపిణీ మొత్తాలు కలిపి రూ.కోటి రూపాయలకు పైగా వెళ్తున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. భూవిలువలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు... ఎన్నికల రోజున గ్రామాల్లో ఉత్సవ వాతావరణం నెలకొనడం సహజం. ఎవరు గెలిచినా అభివృద్ధే లక్ష ్యంగా ముందుకు సాగాలన్న భావన గ్రామాల్లో కలగడం ప్రజాస్వామ్యానికి మంచిదే.

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శిగా రాగుల రమేష్‌రాష్ట్ర కౌన్సిల్ లో మరో ముగ్గురు

**డిసెంబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా రాగుల రమేష్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగిన రాష్ట్ర 5వ మహాసభలలో తెలంగాణ నూతన కార్యవర్గాన్ని చివరి రోజు ఎన్నుకున్నారు..ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న రాగుల రమేష్ ను మూడవసారి ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనారు. ప్రస్తుతం రమేష్ హనుమకొండ జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్నాడు. హనుమకొండ జిల్లా నుండి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులుగా జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, బొట్ల చక్రపాణి, కౌన్సిల్ సభ్యులుగా నిడిగొండ రజిత లు కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.. ఈ రాష్ట్ర మహాసభలకు జిల్లా నుండి 19 మంది ప్రతినిధులు హాజరయ్యారు.. జిల్లాలో ఉన్న అసంఘటిత కార్మికుల సమస్యలపై రాబోవు కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వరంగల్ టు హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణం కోసం జిల్లాలో ఉద్యమాలు నిర్వహిస్తామని, స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాగుల రమేష్ తెలిపారు.. కాజీపేటలోని కోచ్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేసి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపు

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత వైద్యం అందించాలని జ కలెక్టర్ పమేలా సత్పతి, ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కళాభారతిలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు ఏర్పాటుచేసిన ప్రత్యేక దంత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్





దేశాయితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపుల ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని వైద్యులు గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స ఉచితంగా అందజేస్తారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దంత వైద్య బృందంతో మాట్లాడి క్యాంపుల నిర్వహణ, తదుపరి అందజేయాల్సిన వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఒ నవీనా, ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# శాతవాహనలో ఎత్నిక్ డే

కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:

విద్యార్థులు సాంప్రదాయాలను మరవకూడదని, జాతి గౌరవాన్ని పెంపొందించే ఆచారాలను ముందుకు తీసుకెళ్లాలని, భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉండాలని శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం యూనివర్సిటీ వాణిజ్య,వ్యాపార కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎథ్నిక్ డే కార్యక్రమాన్ని ఉట్టి కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ దేశ సంస్కృతిని, సాంప్రదాయాలను గౌరవించే కార్యక్రమాలకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ హరికాంత్, డా. డి సురేష్ కుమార్, డా. ఎస్ రమాకాంత్, ఆచార్య సూరేపల్లి సుజాత, అధ్యాపకులు డా.నజిముద్దీన్ మున్వర్, డా.పద్మావతి, డా.శ్రీవాణి,డా.కృష్ణ కుమార్, డా. తిరుపతి, డా. మనోజ్ కుమార్, డా.నరేష్, డా.పరశురాం, సావిత్రి, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏపిపి రాత పరీక్షను వాయిదా వేయాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పంచాయతీ ఎన్నికల రోజే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి) రాత పరీక్ష ఉన్నందున ఆ పరీక్షను వాయిదా వేయాలని న్యాయవాది ముక్కెర రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట



వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. అదే రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాత పరీక్షలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. ఏపిపి రాత పరీక్షా కేంద్రాలను కేవలం హైదరాబాద్ లోనే నిర్వహిస్తుండటంతో వేలాది మంది గ్రామీణ ప్రాంతాల న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని, ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన (ఆర్టికల్ 326) రాజ్యాంగపు హక్కు అని, అంతే కాకుండా ప్రాథమిక హక్కు అయినటువంటి భావ ప్రకటనా స్వేచ్ఛలో (19(1)(ఏ)) భాగంగా అంతర్లీనంగా ఇమిడి ఉందని ఆయన అన్నారు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదుల సమస్య పట్ల వెంటనే స్పందించి ఏపిపి రాత పరీక్షను వాయిదా వేసి న్యాయవాదులు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు పునరాలోచన చేయాలని ఆయన కోరారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కేసులు

## -- ఎంసిసి అధికారి హెచ్చరిక

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం రూపొందించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కేసులు తప్పవని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి, తహశీల్దార్ జక్కుల నరేందర్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమ, నిబంధనలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా అధికారులు నిర్వహించడానికి పోటీ చేసే అభ్యర్థులు పాటించాలని, నిబంధనలో అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రచార విషయంలో, ర్యాలీల విషయంలో తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని అన్నారు. ప్రచార ఖర్చులు కూడా ఎన్నికల సంఘం రూపొందించిన ప్రకారం వార్డు సభ్యుల 30,000, సర్పంచ్ అభ్యర్థులు 1,50,000 కంటే మించరాదని అన్నారు. ఎన్నికల సమయంలో సైతం ఓటర్లను పోలింగ్ బూత్ వరకు తీసుకురావడానికి ఎలాంటి వాహన సౌకర్యం కల్పించడం నేరమని అన్నారు. ఓటర్లు తమ సొంత ఖర్చు పైనే పోలింగ్ బూత్ కు రావాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయం పొందిన వారు విజయోత్సవ ర్యాలీ చేయడానికి అనుమతి లేవని, ముందస్తు అనుమతి తీసుకున్న వారికి మాత్రమే మరుసటి రోజు విజయోత్సవ ర్యాలీ చేసుకోవాలని అన్నారు. టౌన్ సిఐ టి. కరుణాకర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 144వ సెక్షన్ అమలులో ఉందని, ర్యాలీలు సమావేశాలు ముందస్తు అనుమతి లేకుండా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రచార సమయంలో నలుగురి కన్నా ఎక్కువ ఉండరాదని అన్నారు. శిక్షకుడు టి. మాధవ రావు మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికల కోసం ఖర్చులు తప్పనిసరిగా బిల్లులు ఉండాలని, ఎప్పటికప్పుడు అధికారులకు సమర్పిస్తూ ఉండాలని అన్నారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎన్నికల ఖర్చుల వివరాలను అధికారులకు సమర్పించి వారి వద్ద నుండి సర్టిఫికెట్ తీసుకోవాలని, లేని వారికి మరో ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారిని, ఎంపిడివో తూర్పాటి సునీత, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సుస్మితా రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# సంకోజి వెంకట రమణకు గ్లోబల్ ఐకాన్ అవార్డ్...

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, సామాజిక సేవకుడు సంకోజి వెంకట రమణకు బుధవారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమం యందువరల్డ్ హ్యూమన్ రైట్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా



సోషల్ జస్టిస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ కొప్పుల విజయకుమార్, మరియు డ్రగ్స్ అండ్ ఎన్ఫోర్మెట్స్ డి సి పి శ్రీనివాస రావు చేతుల మీదుగా " గ్లోబల్ ఐకాన్" అవార్డు ను ప్రధానం చేశారు. ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ముందుంటానని అవార్డు గ్రహీత సంకోజి వెంకట రమణ అన్నారు. ఈ సందర్భంగా కళాశ్రీ అధినేత గుండేటి రాజు ,ఉపాధ్యాయ సంఘాల నాయకుడు ఏ వి ఎన్ రాజు, కందుకూరి నాగరాజు, న్యాయవాది బుసారపు శ్రీనివాస్ గౌడ్, పడాల సత్యం, దండే గోవర్ధన్, రామకృష్ణ, బొజ్జ శ్రీనివాసరావు, రాజ శేఖర్, మనోహర్ రెడ్డి చలిగల్ తదితరులు హర్షం వెలిబుచ్చారు...

# విశ్వం అబాకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి పోటీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో అబాకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి పోటీలు జగిత్యాల లోని భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్ లో విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి 30 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అబాకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ ఎగ్జామ్ లో పాల్గొన్న 500 మంది పిల్లల్లో ప్రథమ,ద్వితీయ బహుమతులలో 26 మంది పిల్లలు విజేతలుగా ఎంపికయ్యారు వీరు జనవరిలో జరిగే స్టేట్ లెవెల్ లో పాల్గొంటారని అని విశ్వం ఎడ్యుటెక్ రీజనల్ హెడ్ వినాయక్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అల్లాల శ్రీనివాస్ రెడ్డి ,అజయ్ రెడ్డి ఎల్.ఎల్.బి,మోటివేషన్ స్పీకర్ శ్రీహరి హాజరయ్యారు.డాక్టర్ అల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల విద్యా, ఆరోగ్య అభివృద్ధి గురించి వివరించారు. అలాగే పిల్లల్లో మ్యాథ్స్ అంటే ఎంతో భయం ఉంటుందని ఈ అబాకస్ నేర్చుకోవడం వలన పిల్లల్లో సృజనాత్మక శక్తి, జ్ఞాపకశక్తి పెంపొందించడమే కాకుండా మ్యాథ్స్ అంటే భయం వీడి ఉన్నతంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు విశ్వం టీం సూరజ్ సాగర్, కిశోర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## బోగంపాడు సర్పంచ్ ఏకగ్రీవం..

### సన్మానించిని బిజెపి నాయకులు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మూడో విడుత జరుగనున్న పలు గ్రామాలలో సర్పంచ్‌లు ఒక్కొక్కరుగా ఏకగ్రీవం అవుతున్నారు. అందులో భాగంగానే బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలంలోని బోగంపాడు గ్రామ సర్పంచ్



ఏలేటి నిర్మల రఘుపతి రెడ్డి గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవం కావడంతో మండలంలోని బిజెపి నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డితో పాటు పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అత్యధిక స్థానాలు భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలుస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. ఏలేటి నిర్మల ఎన్నిక పట్ల బోగంపాడు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బోగంపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో బోగంపాడు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచుతామని సర్పంచ్ ఏలేటి నిర్మల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంఓల బిజెపి నాయకులు కుంట రవీందర్ రెడ్డి, జగన్, సామా జైపాల్‌రెడ్డి, నర్ర భూంరెడ్డి, శీలం రవీందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

బహుజన వీరుడు పండుగ సాయన్న వర్ధంతి వేడుకలను హుజురాబాద్ నియోజకవర్గంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం ప్రజసంఘాల నాయకులు, బిసి, ఎస్సి, మైనార్టీ వర్గాల నాయకులు ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక బిసి సామ్రాజ్య కోసం సామిజిక న్యాయం దిశగా పోరాటాలు చేస్తూ బిసిలకు సామ్రాజ్య నిర్మాణానికి కృషి చేసిన మహానీయుడని వారు కొనియాడారు. పండుగ సాయన్న ముదిరాజ్ 1860 ప్రాంతం నుండి 1900 కాలంలో అప్పటి నిజం ప్రభుత్వ పాలనలో బడుగు, బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్న నిరంకుశ పాలనను వ్యతిరేకించి జమిందారీ దేశ్ముఖ్‌లకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి పండుగ సాయన్న ముదిరాజ్ అని, సంపన్న వర్గాలను కొల్లగొట్టి పేద వర్గాలకు పంచిన తెలంగాణ రాబిన్‌హుడ్ సాయన్న అన్నారు. ఆయన బిసిల హక్కే సాధనగా కృషి చేసి ప్రాణాలు అర్పించిన మహానీయుడని వారు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో బిసి అజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య, బిసి అజాది రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, సొల్లు బాబు, ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, తులసి కృష్ణమూర్తి, ఖలీద్ హుస్సేన్, ముక్కా రమేష్, ఉప్పు శ్రీనివాస్, కేఆర్ భిక్షపతి, న్యాయవాదులు కామని సమ్మయ్య, ఎర్రబోజు నారయణ, అనగోని శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.




## ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంఈవోకు వినతి..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఆండ్ లెక్చరర్స్ అసోయేషన్ అధ్యక్షులు రహమాన్, అంజిబాబులు బుధవారం మండల విద్యాధికారి హేమలత వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పాఠశాలలో ప్రైవేట్



ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత లేకుండా ఏ సమయంలోనైన తోలగించే పరిస్థితులు నెలకొని ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు. కొద్దిపాటి జీతంతో పనిచేస్తున్నప్పటికి 8గంటల కంటే మించి పనిచేపిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పిఎఫ్, ఈఎస్ఐ బెనిఫిట్ అందరికి అమలు చేయడం లేదని, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు సాధారణ సెలవులు కల్పించాలని, ప్రభుత్వ సెలవు దినాలలో అదనంగా పనిచేసినట్లయితే అధిక వేతనం చెల్లించాలని వారు కోరారు. ఉపాధ్యాయులకు ప్రతి పాఠశాలలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, మహిళ టీచర్స్‌కి కనీసం క్లాస్‌లో కూర్చోకుండా తరగతులు బోదిస్తున్నారని, నిబంధనల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని ఏఈవోను కోరారు. అనంతరం వినతి పత్రంను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జీపి ఎన్నికల నేపథ్యంలో పోలీసుల కవాత్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

నేడు జరుగుతున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆడ్మిన్ అడిషనల్ డిసిపి రవి ప్రజలకు



పిలుపునిచ్చారు. బుధవారం ఆడ్మిన్ అడిషనల్ డిసిపి ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడ్మిన్ అడిషనల్ డిసిపి మాట్లాడుతూ ప్రజలు స్థానిక ఎన్నికలలో గొడవలకు తావు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిబంధనలను అభ్యర్థులతో పాటు ప్రజలు పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పు అని హెచ్చరించారు. గ్రామాలలో అల్లర్లకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మండల వ్యాప్తంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కులను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి, సిఐ హరికృష్ణతో పాటు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి చెరువు బుంగను పరిశీలించిన ఎస్ఈ

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి చెరువుకు వర్ష కాలములో కురిసిన భారీ వర్షాల వరద ప్రవాహనికి చెరువు కట్ట బుంగపడింది. గ్రామస్థుల వినతి మేరకు బుధవారం కరీంనగర్ జిల్లా నీటి పారుదల శాఖ ఎస్ఈ రమేష్, డిఈఈ మమత, ఈఈ రాం ప్రసాద్, ఏఈ నవ్య లు చెరువు కు పడ్డ బుంగను పరిశీలించారు.

హుజూరాబాద్ వార్త

## పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

నేడు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



పరిశీలించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా పోలింగ్ సామాగ్రి ప్రక్రియను అడిగి పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రారంభం కానుందని, అందుకు సిబ్బంది ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పాటించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలీసు యంత్రాంగం అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, ప్రత్యేక అధికారులు, జోనల్ రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## వీణవంకలో బిజెపి కి షాక్...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రానికి చెందిన బిజెపి యూత్ అధ్యక్షుడు యాదగిరి తో పాటు బిజెపి కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యములో బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు రాగా ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో బిజెపి పార్టీ కి భారీ షాక్ తగిలిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ వీణవంకలో అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధి కోసం కష్టపడుతున్న ఎమ్మెల్యే వెంట నడుస్తామని అన్నారు.





# సింగరేణిలో ప్రతీ ఉద్యోగి రక్షణలో భాగస్వామ్యం కావాలి

## సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**

సింగరేణిలో ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వాములు కావాలని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య, జిఎం ఎన్విరాన్మెంట్ కార్పొరేట్, సేఫ్టీ కమిటీ కన్వీనర్ బి.సైదులు అన్నారు. బుధవార సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ బృందం సభ్యులు సేఫ్టీ కమిటీ కన్వీనర్ బి.సైదులు, జిఎం బి.వెంకటయ్య, గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్‌తో కలిసి వకీల్‌పల్లి గనిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షణ గని పని స్థలాల్లోనే గాక ఇంటిలోనూ, బయటికి వెళ్ళినప్పుడు రోడ్డు మీదను ప్రతి పనిలోనూ జాగ్రత్త పడాలన్నారు. బైక్ మీద వెళ్తే హెల్మెట్, కారులో వెళ్తే సేఫ్టీ బెల్టు ధరించాలన్నారు, నేటి యువ కార్మికులు జనరల్ అసిస్టెంట్లుగానే ఉండకుండా సంస్థ కల్పించిన ప్రమోషన్లను తీసుకొని వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తమ రెండేళ్ల సర్వీస్‌ని వదులుకొని వారసత్వ ఉద్యోగాలు పెట్టిస్తున్నారని, ఆబ్సెంటీజం లేకుండా విధులకు హాజరవుతూ కుటుంబ సంక్షేమానికి సంస్థ ఎదుగుదలకు దోహదపడాలని హితవు పలికారు. విధులకు హాజరు కావడానికి ఇంటి నుండి పావుగంట ముందే బయలుదేరినట్లయితే రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. ప్రతి పనిపై అధికారుల సూచనల మేరకు, తొందరపడకుండా అప్పగించిన పనిని



నేర్పుతో ఓర్పుతో చేయాలన్నారు. అంతేగాని ఆదరాబాదులుగా చేసుకొని ఇంటికి ముందే వెళ్లిపోవాలని పని మీద ధ్యాస లేకుండా చేయకూడదు అన్నారు. అత్యధిక ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయి అన్నారు. ఈ సందర్భంగా రక్షణ ప్రతిజ్ఞ చేసిన అనంతరం గని ఉద్యోగి రాకేశ్ బృందం రక్షణ మీద చేసిన టెస్ట్ అండ్ డ్రెస్ రూఫ్ అండ్ సైడ్స్, ఎలక్ట్రికల్ లోటోస్ సిష్టం నాకౌట్ లాగౌట్, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేసే విధానాన్ని అవగాహన కలిగించి ప్రమాదాల నివారణకు చేసిన స్కిట్స్ కమిటీని ఆహుతులను అలరించాయి. తదుపరి సేఫ్టీ క్విజ్‌లో గలుపొందిన వారికి, సేఫ్టీతో పనులు చేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాస్, దేశాయ్, సముద్రాల శ్రీనివాస్, ఆదినారాయణ, మధుసూదన్, రాముడు, సంతోష్ కుమార్, అరవింద్ రావు, నెహ్రు, రవికిరణ్, నరేష్ తదితరులున్నారు.

---

# సహాయం చేయడమే క్రీస్తు ప్రేమను ఆచరణలో పెట్టడం

## పేద వితంతువులకు బట్టలు పంపిణీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

నిరుపేదలకు, నిస్సహాయులకు సాయం చేయడమే క్రీస్తు ప్రేమను ఆచరణలో పెట్టడమని పాస్టర్ బొంకూరి షేడ్రక్ అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పెద్దపల్లిలోని కల్వరి ప్రత్యక్షత ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో కూడిన కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. క్రీస్తు జననాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ ఉత్సవంలో నిరుపేద వితంతువులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాస్టర్ బొంకూరి షేడ్రక్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ శ్యావ్ సిస్టర్ రహేల ఈ సేవలో పాల్గొనడం తమకు దేవుడిచ్చిన గొప్ప బహుమతి అని తెలిపారు. సంఘ సభ్యులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, పేద వితంతువులకు



బట్టలు అందజేయడంలో కీలక పాత్ర పోషించారని, మతపరమైన ఉత్సవాన్ని సేవా కార్యక్రమంతో కలిపి నిర్వహించినందుకు స్థానికులు మందిరాన్ని, పాస్టర్ షేడ్రక్, సిస్టర్ రహేలను అభినందించారు.

---

# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు కల్పించినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం 05 మండలాలలో 95 గ్రామపంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో.. దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట 04 మండలాలలో 81 గ్రామపంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్ మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 538 ఉన్నాయని తెలిపారు. ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలో 04 (గోదావరి బ్రిడ్జ్, ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి, గుంపుల) మంచిర్యాల జోన్ పరిధిలో 05 (పారేపల్లి రోడ్, తాండూర్ ఐబి, ఇందానపల్లి ఫారెస్ట్!! చెక్ పోస్ట్, గూడెం, ఇందారం)ల వద్ద ఏర్పాటు చేసినా చెక్ పోస్ట్!!లలో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నగదు 03 కేసులలో 6,84,910 లక్షలు సీజ్ చేసినట్లు తెలిపారు. లిక్కర్ సంబందించి 200 కేసులలో 1323 లీటర్లు సీజ్ చేసినట్లు, దీని విలువ 8,57,553 రూపాయలుంటందని తెలిపారు.

---

# ఎన్నికల విధులు ఆన్ డ్యూటీగా పరిగణించాలి :సీఐటీయు

**గోదావరిఖని ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సింగరేణి సెక్యూరిటీ మరియు మినిస్టీరియల్ (క్లరికల్) సిబ్బందిని విధులకు పంపిన నేపథ్యంలో, వారికి స్పెషల్ లీవ్ మంజూరు చేయడం సరికాదని, దానివల్ల ఉద్యోగులకు ఆర్థిక నష్టం కలగకుండా ఆన్‌డ్యూటీగా పరిగణించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్-సీఐటియు డిమాండ్ చేసింది. సీఐటియు నాయకులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్ వివరాలు వెల్లడిస్తూ.. సింగరేణి వెలుపల జరిగే పరీక్షలు, క్రీడా కార్యక్రమాలు తదితరాల కోసం వెళ్లే ఉద్యోగులకు యాజమాన్యం ఓడీ (ఆన్‌డ్యూటీ) మంజూరు చేస్తుందని, అయితే ప్రస్తుతం ఎన్నికల విధులకు వెళ్లిన సెక్యూరిటీ మరియు క్లరికల్ సిబ్బందికి స్పెషల్ లీవ్ విధించడం అన్యాయమని అన్నారు. ఈ స్పెషల్ లీవ్





వల్ల ఏడాది లీవ్ మస్టర్లపై ప్రభావం పడటమే కాకుండా, సంస్థలా భాలపై ఇచ్చే స్పెషల్ ఇన్సెంటివ్‌లకు నష్టం, ఆదివారం డ్యూటీలలో వచ్చే ప్లెడే తగ్గింపు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో ఇదే అంశంపై ఉద్యోగుల అసంతృప్తి వెల్లడించినా, యాజమాన్యం పట్టించుకోకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేయడం విచారకర మన్నారు. ఉద్యోగుల ఇబ్బందులపై గుర్తింపు సంఘం స్పందించకపోవడం కూడా అభ్యంతరకరమని పేర్కొంటూ.. ఈ అంశంపై వారి వైఖరిని వెంటనే స్పష్టంచేయాలని కోరారు.

---

# పెద్దపల్లి వార్త

## రైతు క్షేత్ర ప్రదర్శన

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండలంలోని గంగారం గ్రామంలో అజిత్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం రైతు క్షేత్ర ప్రదర్శన జరిపారు ఉషన్న పల్లి గ్రామానికి చెందిన కోరే రమేష్ రైతు తన వ్యవసాయ భూమి లో అజిత్ సీడ్స్ వారి బెండ అజీత్ ప్రైమ్ అనే రకాన్ని సాగు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంపెనీ ప్రతినిధి నదిరం సతీష్ హాజరై మాట్లాడుతూ కూరగాయలు సాగు చేసే రైతులు ఈ రకం విత్తనాలను వాడి అధిక దిగుబడి పొంది రైతులు లాభాల బాటలో నడుస్తారని అన్నారు ఈ రకం సాగు విధానం రైతులకు అవగాహన కల్పించారు అజిత్ కంపెనీలో అన్ని రకాల కూరగాయ విత్తనాలు లభిస్తాయన్నారు ఈ సందర్భంగా రైతు ను శాలువాతో సత్కరించారు ఈ క్షేత్ర ప్రదర్శన కు మండలంలోని ఆయా గ్రామాల రైతుల తోపాటు కరీంనగర్ ఇంచార్జీ కూర సుమన్ పాల్గొన్నారు.

## మనోచైతన్య వృత్తి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఆర్జీ। జియం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం ఏరియా1 జియం శ్రీ లలిత్ కుమార్ బుధవారం మనోచైతన్య వృత్తి శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్ర నిర్వాహకుడు కృష్ణ కుమార్ ఏర్పాటు చేసిన పరిశ్రమలు, విద్యార్థులు తయారు చేస్తున్న వస్తువులను పరిశీలించారు. జియం మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు సమాన అవకాశాలు కల్పిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇలాంటి వాతావరణం వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది" అని అన్నారు. కేంద్రంలో తయారవుతున్న స్వీట్ బాక్స్‌లు, పుస్తకాలు, టీ కప్పులు, అగరువత్తులు, ఎన్వలప్ కవర్స్, ఫైల్స్, చాక్ పీస్‌లు వంటి ఉత్పత్తులను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. మున్ముందు సింగరేణి పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ మేనేజర్ హన్మంత రావు, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ నియామకం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం నియోజకవర్గానికి చెందిన తేజస్వి ప్రకాష్‌ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి బుధవారం నియమించారు. కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం ఆయన కృషి చేస్తారని ఆశాజనకంగా పేర్కొన్నారు. తేజస్వి ప్రకాష్ నియామకానికి రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సయ్యద్ ఖలీద్ అహ్మద్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ నియామకాన్ని ఆనందంగా స్వాగతించారు.

చొప్పదండి వార్త



# నేడే మొదటి విడత పోలింగ్, కౌంటింగ్

### ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

### సందర్శించిన అదనపు జిల్లా కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే





చొప్పదండి ప్రభాతవార్త, స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా నిర్వహిస్తున్న సర్పంచ్ వార్డు సభ్యులకూ మొదటి విడతగానేడే ఓటింగ్ పోలింగ్ ప్రారంభం కానుంది ఈ మేరకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు ఎన్నికల సిబ్బందికి మండల హెడ్ కోటర్ల నుండి బూతు వరకు వాహనాల సదుపాయాలను కల్పించి సామాగ్రిని అందించి వారికి విధులను కేటాయించారు జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడ్డే చొప్పదండి పట్టణంలోని హరికిషన్ హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందిని సందర్శించారు ఈ సందర్భంగా సిబ్బందికి అన్ని రకాల సామాగ్రిని అందజేశారు అని ప్రశ్నించి వారి వద్దనున్న సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించింది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని సూచించారు ఈ మేరకు మండల తహసీల్దార్ నవీన్ కుమార్ ఎంపీడీవో వేణుగోపాలరావు పూర్తి వివరాలను జిల్లా అదనపు కలెక్టర్ కు వివరించారు చొప్పదండి మండలంలో 15 గ్రామాలలో ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉండగా దేశాయిపేట గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా పూర్తిస్థాయిలో ఎన్నిక కావడంతో 15 గ్రామాలలో ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు మండల పరిధిలోని 15 గ్రామాలలో 141 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు 141 187 మంది ఓ పి ఓ లను రిజర్వులో 12 మందిని ఆరువోలూగా 19 మందిని ఒకరిని మైక్రో అబ్జర్వర్ గా సిబ్బందిని కేటాయించారు సాయంత్రం వరకు చొప్పదండి పట్టణం నుండి ఎన్నికల సిబ్బంది వారి కేటాయించిన గ్రామాలలోని పోలింగ్ బూత్లకు చేరుకున్నారు మొదటి విడుదల భాగంగా చొప్పదండి నియోజకవర్గం లోని చొప్పదండి మండలంలోని గ్రామాలు రామడుగు గంగాధర మండలాలలో ఎన్నికలను నిర్వహిస్తున్నారు అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలను ఏర్పాటు చేశారు ఎంపీడీవో వేణుగోపాలరావు పూర్తిస్థాయిలో ఎన్నికల సిబ్బందికి సౌకర్యాలను కల్పించారు నేడు ఓటర్లు ఉదయం ఏడు గంటల నుండి ఒంటిగంట వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలని అనంతరం ఓట్ల లెక్కింపు ఉంటుందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపాల్ సింగ్ త్రిపాల్ సింగ్ మండల పంచాయతీ అధికారి వేణుగోపాల్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు

## ఈనెల 13న నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పరీక్ష కేంద్రాలు 6892 దరఖాస్తులు

### నిర్ణీత సమయంలోగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి

### ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా పేరుగాంచిన చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి ఈనెల 13న ప్రవేశపరీక్షను నిర్వహిస్తున్నట్లు విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు పరీక్ష ఉదయం 11 గంటల 30 నిమిషాల నుండి 1:30 వరకు ఉంటుందని తెలిపారు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 10 గంటల 45 నిమిషాల నుండి పరీక్ష కేంద్రానికి అనుమతించ బడతారని పేర్కొన్నారు ముందస్తుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు హాల్ టికెట్ తప్పకుండా తీసుకొని రావాలని బ్లాకు లేదా బ్లూ బాల్ పెన్ మాత్రమే ఉపయోగించాలని సూచించారు జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్లాకులలో 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు 6,892 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వారందరికీ పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు దరఖాస్తులు ఆన్లైన్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతే విద్యాలయంలో సంప్రదించాలని కోరారు హాల్ టికెట్లు ఫోటో లేకుంటే సంబంధిత పాఠశాల నుండి బోనఫైడ్ సర్టిఫికెట్ ఫోటోతో తీసుకొని రావాలని సూచించారు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు

# శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

### జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్.

### మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ అన్నారు.ములుగు జిల్లా పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా,నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెటింగ్, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశాం అని తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లు వచ్చి వెళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమాచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీఎస్పీ 02, సీఐ06, ఎస్ ఐ లు 33, తో పాటు సుమారు 400 సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు.

## మల్యాలలోనే 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను బుధవారం జగిత్యాల జిల్లా మేనేజర్ యశోద ఐలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అంబులెన్స్ లో అమలు చేస్తున్న వైద్య పరికరాలు, మందులు, రికార్డు ల నిర్వహణను పరిశీలించారు, అనంతరం అంబులెన్స్ ద్వారా అత్యవసర సేవలను ప్రజలకు సకాలంలో అందిస్తున్న సిబ్బందిని ఆయన ప్రశంసించారు, కార్యక్రమంలో ఈఎంటి కరుణాకర్, పైలెట్ శ్రీనివాస్ పాల్గొన్నారు,

## సర్పంచ్ అభ్యర్థులు వెయ్యి ... వార్డు అభ్యర్థులు ఐదు వందలు...

### ఇంటికో క్వార్టర్

### గుట్టు చప్పుడు కాకుండా పంపకాలు

**చొప్పదండి ప్రభాతవార్త,** స్థానిక సంస్థల ఎన్నికలలో మొదటి విడత ఎన్నికలు నేడు ఓటింగ్ కౌంటింగ్ ప్రారంభం కావడంతో బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నోటును క్వాటర్లు ఎరగా చూపుతూ ప్రసన్నం చేసుకుంటున్నట్లు అత్యంత విశ్వాసనీయ సమాచారం ఉదయం నుండి రాత్రి వరకు పలు విధాలుగా ఓటరుకు నోటు అందేలా ఎన్నికల కమిషన్కు చిక్కకుండా ఎత్తులకు పై వ్యక్తులు చేసుకుంటూ గుట్టుచప్పుడు కాకుండా పంపిణీ చేస్తున్నట్లు సమాచారం చొప్పదండి మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉండగా దేశాయిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు మొత్తం వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆ ఊర్లో ఎన్నికలు లేవు పెద్ద కురుమ పల్లి గ్రామంలో సర్పంచ్ తో పాటు మరో ఐదు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు 15 గ్రామాలలో ఎన్నికలను నిర్వహిస్తున్నారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు 1000 రూపాయలు పంపిణీ చేస్తే వార్డు సభ్యులు 500 పంపిణీ చేస్తున్నట్లు సమాచారం సర్పంచ్ అభ్యర్థి క్వార్టర్ ఇస్తే వాడ అభ్యర్థి కూడా క్వార్టర్ ఇస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి అధికారులకు చిక్కకుండా ఎత్తుకు పైఎత్తులు వేసి ఈ తంతు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది మరికొందరు అభ్యర్థులు తెల్లవారుజామున మూడు గంటల నుండి పంపిణీ చేయాలని ఆలోచనలు ఉన్నట్లు కూడా సమాచారం అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణానికి చెందిన కోరుట్ల సేవాదళ్ ఉపాధ్యక్షుడు వేగ్యరపు అభిషేక్ అక్క బావ శ్రీరామోజీ సాయి కుమార్ అలేఖ్ ల ..పెళ్లిరోజు ను పురస్క రించుకొని ప్రస్తుత పరిస్థితుల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వలన నిరు పేదలకు 20 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, మణిదీప్ , ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

**-వేములవాడ ఆర్డీఓ రాధా బాయ్**

**-మండల పరిషత్‌లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన ఆర్డీఓ**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణలో జరుగుతున్న రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం పోలింగ్ సర్వం సిద్ధం చేసినట్లు ఆర్డీవో రాదాబాయి తెలిపారు. వేములవాడ ఎంపీడీవో కార్యాలయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సామాగ్రి నుంచి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఐదు మండలాల్లో 25 రూట్లు గా విభజించామని, ఐదు మండలాల్లో 25 రూట్లుగా విభజించి 2250 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ తో పాటు, అదనపు భద్రత సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు.ఓటు వేసే ప్రతి ఒక్కరు ఏదైనా 18 గుర్తింపు కార్డుల్లో ఒకటి



చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామని, ఐదు మండలాల్లో జరిగే ఎన్నికల్లో ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-సిఐ వెంకటేశ్వర్లు**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగిలో గురువారం జరగబోయే సర్పంచ్ ఎన్నికల సందర్భంగా నిర్వహించే బందోబస్తు పై పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సిఐ వెంకటేశ్వర్లు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సిబ్బంది పని చేయాలని పోలింగ్ సెంటర్ వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఓటు వేయడానికి పోలింగ్ సెంటర్ కు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్ ఏర్పాటు చేశామని ఎన్నికలు జరిగే పోలింగ్ సెంటర్ నుండి 200ల మీటర్ల వరకు ఎలాంటి ప్రచారాలు చేయరాదని గుంపులుగా ఉండరాదని అన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశామని ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకోవాలనిగ్రామ ప్రజలు ఎన్నికల అధికారులకు పోలీస్ అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు..

## విద్యార్థులకు భవిష్యత్తుపై మార్గదర్శకత్వం

చిన్నగూడూరు,డిసెంబర్10,ప్రభాతవార్త:

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్ ఉన్నత విద్యా, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించే మార్గదర్శకత్వం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆసక్తులు, ప్రతిభకు అనుగుణంగా సరైన కోర్సులు, పోటీ పరీక్షలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో లభ్యమయ్యే అవకాశాల అవగాహన కల్పించారు. వక్తలుగా కాశీం, వరుణ్ హాజరై విద్యార్థులకు భవిష్యత్‌కు లక్ష్య నిర్ధారణ, సమయ నిర్వహణ, నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతపై ఉపయోగకరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషా శ్రీ మాట్లాడుతూ విద్యార్థుల ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ కెరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉపేందర్, రమాదేవి, శ్రీనివాస్, విద్యార్థులను ప్రోత్సహించారు.

## సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**-పోలింగ్ సామాగ్రీ పంపిణీ చేసిన అధికారులు**

**-మండల ఎన్నికల అధికారి నటరాజ్**

రుద్రంగి ప్రభాత వార్త:





మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో భాగంగా నేడు గురువారం రుద్రంగి మండలంలో జరుగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికలకుఅన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీఓ నటరాజ్ తెలిపారు. రుద్రంగి మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో డీఆర్డీఓ శేషాద్రి ఆధ్వర్యంలోబుధవారం ఎంపీడీఓ నటరాజ్ అధికారులకు పోలింగ్ సామాగ్రీ పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 10 గ్రామపంచాయితీలు ఉండగా 7గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం కాగా రుద్రంగి, మానాల, దేగావతండా గ్రామపంచాయితీల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. మండలంలో మొత్తం 98పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నలుగురు సిబ్బందితో పాటు అదనంగా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు.ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట(1) వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తామని తెలిపారు.వికలాంగుల కోసం వృద్ధుల కోసం విల్ చెర్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.కౌంటింగ్ హాళ్ళో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని అన్నారు.ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా వచ్చి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచామని, మండలంలో ఇద్దరు (2) సీఐలు, ముగ్గురు(3) ఎస్ఐలు, 60 మంది పోలీస్ సిబ్బంది విధులునిర్వహిస్తారని, పోలీంగ్ కేంద్రంలో పీఓలకు తప్ప ఎవరికి మొబైల్ ఫోన్లు అనుమతి లేదని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత,ఎస్ఐ శ్రీనివాస్, ఎఓ ప్రియదర్శిని పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో గురువారం జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలో 19 గ్రామాల్లో 174 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రాధ తెలిపారు.ఈ ఎన్నికలకు 19 మంది ఆర్వో లను నియమించినట్లు తెలిపారు, అలాగే 174 మంది పీవోలు, 216 మంది ఓపిఓలు విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయా గ్రామాలకు బుధవారం సాయంత్రం పోలింగ్ సామాగ్రితో సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పార్వతిపురం వసతి గదుల వద్ద ప్రత్యక్షమైన నాగుపాము

**-పామును చూసి పరుగులు తీసిన భక్తులు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ రాజన్న ఆలయ పార్వతీపురం వసతి గదుల వద్దకు బుధవారం నాగుపాము రావడంతో దానిని చూసిన భక్తులు పరుగులు తీశారు.పాము రావడంతో స్నేక్ క్యాచర్ జగదీష్‌కు సమాచారం ఇవ్వడంతో పామును పట్టుకుని నిర్మానుష్య ప్రాంతంలో వదిలిపెట్టడంతో భక్తులు సి బ్బంది ఊపిరి పీల్చుకున్నారుపార్వతీపురం తోపాటు వసతి గదుల వద్ద తరచూ పాములు ప్రత్యక్షం కావడంతో దేవాలయం నుండి స్నేక్ క్యాచర్ ను నియమించాలని భక్తులు డిమాండ్ చేశారు.

## ఎన్నికల కమిషన్‌కు అనుగుణంగా విధులు నిర్వహించాలి

జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్

**చందుర్తి ప్రభాతవార్త** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ కు అనుగుణంగా పనిచేయాలని, పోలింగ్ సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల సిబ్బందికి బుధవారం విధులు కేటాయించగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు, పోలింగ్ సిబ్బందికి కేటాయించిన గ్రామాల్లోకి సమయానికి చేరుకొని విధుల్లో చేరాలన్నారు, పోలింగ్ స్టేషన్ లో సిబ్బందికి అన్ని రకాల వసతులు కల్పించినట్లు చెప్పారు, పోలింగ్ కేంద్రాలు సీసీ కెమెరాలు నిఘాలో ఉన్నాయన్నారు, మహిళలకు సిబ్బందికి పూర్తి భద్రత కల్పించినట్లు చెప్పారు.పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్ నిషేధం ఉందన్నారు, అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్లో ఆర్వోలు, జోన్ ఆఫీసర్లకు పూర్తి అధికారులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రశాంతంగా కౌంటింగ్ ముగిసే వరకు సిబ్బంది అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాదాబాయి, ఎంపీడీవో రాధ, తాసిల్దార్ భూపతి స్పెషల్ ఆఫీసర్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సిపిఐ జిల్లా నాయకుని జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా సిపిఐ నాయకులు చిందిరాల జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో ఆయా పార్టీల నాయకులు, అభిమానులు, వ్యాపారస్థులు, సెల్‌పాయింట్ యజమానులు కేక్ కట్‌చేసి పూష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు బాణాసంచా పేల్చి అభిమాన నాయకునికి పెద్దఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించి నిండు నేరేళ్లు సంతోషంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాండురంగయ్య, నాయకులు అజయ్‌సారథి, జంగాల విజయ్, నాళ్ల నర్సింహారావు, చిందిరాల ఉమాశంకర్, గిరిధర్‌గుప్తా, మహ్మద్ ముస్తాఫా, నాళ్ల వీరన్న, హేమచందర్, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని ప్రభాతవార్త;



పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం కలెక్టర్ మొదటి విడత పోలింగ్ జరిగే మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, కాల్వ శ్రీరాంపూర్, మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించ కూడదని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు. ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ వెంట ఏసిపి రమేష్, జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవోలు గంగయ్య, సురేష్ ,ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికలే లక్ష్యం

## పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి

మంథని ప్రభాతవార్త;

శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించుకునే విధంగా ప్రతి ఒక్కరు సహకారం అందించాలని పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి కోరారు. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆయన మంథని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ మాట్లాడుతూ పోలింగ్ బూతుల్లో భద్రత, రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్చార్జ్ లు, క్యూ.ఆర్.టీ, స్ట్రైకింగ్ ఫోర్స్ ,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షి ంచి వెంటనే చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, ఏజెంట్లు,



రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం, డబ్బు, ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా పెట్టాలని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి. చిన్న గొడవలనైనా నిరక్ష ్యం చేయకుండా వెంటనే పరిష్కరించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ బి. రాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది

# కార్మికుల సమస్యలపై వినతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో శానిటేషన్ విభాగం, నర్సరీ కార్మికుల సమస్యలపై ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) నగర సమితి బుధవారం వినతి పత్రం సమర్పించింది. శానిటేషన్ విభాగం లోగత ఎనిమిదేళ్లుగా నాలుగు డివిజన్లలో ఒక జోన్‌కి ఒక మొక ద్దాం విధానంలో పనిచేస్తున్న పది మంది కార్మికులను ఇతర పనులకు మళ్లించడం ఆపి, వారిని యథాస్థానంలో కొనసాగించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. మున్సిపల్ నర్సరీలో ఇరువై ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను శానిటేషన్ విభాగానికి పంపడం తగదని, వారిని నర్సరీలోనే కొనసాగించాలని కోరారు. ర్యాగ్‌పిక్కర్ కార్మికులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కూడా యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ జె. అరుణశ్రీకి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శిగా రాగుల రమేష్

డిసెంబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా రాగుల రమేష్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగిన రాష్ట్ర 5వ మహాసభలలో తెలంగాణ నూతన కార్యవర్గాన్ని చివరి రోజు ఎన్నుకున్నారు..

# ఎన్నికలసంఘం ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్-కౌంటింగ్ జరగాలి

**- ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, కలెక్టర్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త :

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్, కౌంటింగ్ జరగాలని ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. నేడు (గురువారం) జరగనున్న మొదటి విడత పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియపై సంబంధిత మండల ఎంపీడీఓలు, తహసిల్దార్‌లు, ఆర్వోలు, జోనల్ అధికారులతో ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం గూగుల్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీడీఓ, తహసిల్దార్, ఆర్వోలు, జోనల్ ఆఫీసర్లు సమన్వయంగా పనిచేసి పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతీ అంశం కీలకమని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. గెలిచిన అభ్యర్థులను ప్రకటించడంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎన్నికల సంఘం ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు.

# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్‌కేంద్రం సందర్శించిన అదనపు కలెక్టర్

లింగాలఘణపురం, డిసెంబరు 10 ప్రభాతవార్త :

లింగాలఘణపూర్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌ను బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగాఎన్నికల నిర్వహణలో కీలక భాగమైన ఈ కేంద్రంలో పోలింగ్ పార్టీల బయలుదేరే కౌంటర్లు, సామగ్రి పంపిణీ ఏర్పాట్లు, రిసెప్షన్ డెస్కులు, నియంత్రణ గదులు, భద్రతా చర్యలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సమగ్రంగా సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా సమయపాలనతో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# మంథని వార్త



# మృతులకు మాజీ ఎమ్మెల్యే నివాళి

కుటుంబ సభ్యులకు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన మేడిపల్లి రాధామ్మ, కంకణాల నర్సింహా రెడ్డి బుధవారం మరణించగా, భౌతిక కాయాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను సందర్శించి, నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, నాయకులు శేరు స్వామి తదితరులున్నారు.

# నేడు ఓటర్ తీర్పు

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

మంథని ప్రభాతవార్త;



గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికలు నేడు జరుగన్నాయి. మంథని మండలంలో మంథని మండలంలో మంథని మండలంలో 35 గ్రామ పంచాయతీ లకు మూడు ఏకగ్రీవంగా 32 పంచాయతీలకు నేడు పోలింగ్ జరగనున్నది. దీనికోసం అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం నుండి మంథని జూనియర్ కళాశాల మైదానం నుండి ఎన్నికల సామాగ్రితో సిబ్బంది ఆయా గ్రామ పంచాయతీలకు తరలి వెళ్లారు.

# ముఖ్యమంత్రితో కార్యక్రమాల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఉస్మానియా విశ్వవిద్యాలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యూనివర్సిటీ నూతన మాస్టర్ ప్లాన్, నిర్మాణ డిజైన్‌లపై విద్యార్థుల సూచనలు స్వీకరించేందుకు రూపొందించిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్‌ను సీఎం మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. విద్యార్థుల సూచనల ఆధారంగా తుది ప్రణాళికను సిద్ధం చేస్తామని సీఎం తెలిపారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభినందించారు.



## అభ్యర్థులందరూ ఎన్నికల నిబంధనలను అనుసరించాలి

ధర్మపురి, ప్రభాతవార్త:



సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నిక కోసం పోటీ చేసే అభ్యర్థులందరూ ఎన్నికల నిబంధనలను అనుసరించాలని జిల్లా ఎన్నికల అబ్జర్వర్ మనోహర్ అన్నారు. ధర్మపురి పట్టణంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలో పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల ప్రచార ఖర్చులపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఓటర్లను బట్టి ఎన్నికల ప్రచారం కోసం ఖర్చు చేసుకోవడానికి పరిమితి ఉంటుందని, అట్టి పరిధిలోపు మాత్రమే ఖర్చు పెట్టాలని వివరించారు. నిబంధనలను అతిక్రమిస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎంపీడీవో నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం

### పోలింగ్ సామాగ్రిని అందజేస్తున్న అధికారులు

### జెడ్పి డిప్యూటీ సీఈఓ గీత

ప్రభాతవార్త కోనరావుపేట:



స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశామని జెడ్పి డిప్యూటీ సీఈవో గీత అన్నారు మొదటి విడత ఎన్నికలలో భాగంగా కొనరావుపేట మండల కేంద్రంలో 28 గ్రామపంచాయతీలు ఉండగా 2 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. 26 గ్రామపంచాయతీలకు, 228 వార్డులకు నేడు జరిగే ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. 238 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 538 మంది సిబ్బందిని నియమించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిగ్మా రెడ్డి తాసిల్దార్ వరలక్షి ్మ ఎన్నికల అధికారులు ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలి

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్10, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు గట్టి కృషి సల్పాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కోర్టు ఎదుట నిర్వహించిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ క్యాంపెయిన్‌లో పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ సమాజం సంతోషంగా మనుగడ సాగించడానికి వివిధ చట్టాలు చేశారని చట్టాలు ఉల్లంఘించినట్లైతే సంతోషం దూరం అవడమే కాకుండా శిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు. 2006లోనే బాల్య వివాహాలను నిరోదిస్తూ చట్టం వచ్చినప్పటికీ అది నేటికి పూర్తిగా అమలుకు నోచుకోవట్లేదని అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి షాకెల్లి శాలిని మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు వందరోజుల క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని ఈ క్యాంపెయిన్‌లో ఉచిత న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబర్ 15100, చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, ప్రత్యేక శిక్షణ తరగతులు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకాల ఉద్యమాన్ని, సెల్ఫీపాయింట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, కృష్ణతేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌చందర్‌రావు, జిల్లా సంక్షేమ అధికారిని సబిత, చైల్డ్‌వెల్ఫేర్ అధ్యక్షురాలు డాక్టర్ నాగవాణి, న్యాయవ్యాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కక్షిదారులు, సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న సహాయ కమిషనర్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



దొంగ మల్లన్న జాతర ఉత్సవాలలో భాగంగా బుధవారం మల్లికార్జున స్వామిని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎన్ సుప్రియ, జగిత్యాల్ డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమోళి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు రాజేందర్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవాలయ కమిటీ ఆద్వర్యం లో స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సహాయ కమిషనర్ సుప్రియ ఆలయ పరిసరాలను ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. భక్తులు బోనాలు తీసి, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని చల్లగా చూడాలని మొక్కుకున్నారు. సుమారు 18 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారనీ వివిధ సేవా టికెట్ల ద్వారా 65 వేల రూపాయల ఆదాయం సమకూరినట్టు ఆలయ ఈవో ముద్దం విక్రమ్ గౌడ్, ఫౌండర్ ట్రస్టి కొండూరు శాంతయ్య తెలిపారు. జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఏ రామ నర్సింహారెడ్డి పర్యవేక్షి ంచారు గొల్లపెల్లి, ధర్మపురి ఎస్సై లు ఎం కృష్ణసాగర్ రెడ్డి, మహేష్, దేవాదయా శాఖ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మేనిక, వివిధ శాఖల సిబ్బంది, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సేవలు అందించారు

## నూతన నియామకం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం రాజారాం గ్రామంలో పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకోగా అధ్యక్షుడిగా అనుమల శంకరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా గోకు నరేష్, ప్రధాన కార్యదర్శిగా మచ్చ గంగాధర్, కోశాధికారిగా గాజుల రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పద్మశాలి సేవా సంఘం నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం మండల శాఖ అధ్యక్షులు మచ్చ సత్యం, పద్మశాలి సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణి

### -పరిశీలించిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మొదటి విడుత ఎన్నికల జరుగనున్న ఐదు మండలాలు కేసముద్రం, గూడూరు, మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తిలో జరిగే ఎన్నికలకు సంబందించిన ఎన్నికల విదుల్లో పాల్గొనే సిబ్బందికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాగ్రిని పంపిణీ చేశారు.

# ధర్మపురి వార్త

## కరాటేలో గోల్డ్ మోడల్ సాధించిన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బ్రిలియంట్ గ్రా మర్ పాఠశాలకు చెందిన విద్యార్థి దావు హార్థిక్ వేములవాడలో జరిగిన అల్ స్టైల్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో కాటస్ విభా గంలో సింగిల్ కాటలో గోల్డ్ మోడల్ సాధించాడు. కరాటేలో ప్రతిభ కనబరిచి మోడల్ సాధించిన విద్యార్థిని బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ లింగచారి, కరాటే మాస్టర్ చిరంజీవి అభినందించారు.

## వ్యయ నిర్వహణ ఖర్చుల గూర్చి అవగాహన సదస్సు

పెగడపల్లి, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల్లో బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికలలో వ్యయ నిర్వహణ ఖర్చుల గూర్చి బుధవారం రైతు వేదికలో అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు యం మనోహర్ అభ్యర్థులు ఎన్నికలలో ఖర్చు చేసే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. అవగాహన సదస్సులో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ ప్రేమ్ సాగర్, సహాయక వ్యయ పరిశీలకులు మల్లేశం, తహసిల్దార్ ఆనంద్‌కుమార్ పోటీలో నిలిచిన అభ్య ర్థులు, తదితరులు పాల్గొన్నారు .

## ఏకగ్రీవ సర్పంచ్‌కి ఘన సన్మానం

పెగడపల్లి, ప్రభాతవార్త:



రాములపల్లి గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అమీర్ శెట్టి లక్షీ ్మనారాయణ ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పెగడపల్లిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ మండలంలో మిగిలిన 21 గ్రామపంచాయతీ సర్పంచ్లుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్, లింగంపల్లి మహేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి తిరుపతి, తడగొండ రాజు , కట్ల సత్తయ్య , నీరటి రాజ్ కుమార్, గర్వంద రమేష్ గౌడ్, కొండ రామ గౌడ్, చెట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా సిబ్బంది ఎన్నికల విధులను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ముత్తారంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**ముత్తారం, ప్రభాతవార్త:**

ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మొదటి విడతలో నేడు ఎన్నికల పోలింగ్ జరుగనున్న ముత్తారం మండలంలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించ కూడదని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు. ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట గోదావరిఖని ఎసిపి మడత రమేష్, జడ్పి సీఈవో నరేందర్, ఆర్డీఓలు గంగయ్య, సురేష్, ఎంపీడీవో సురేష్ తదితరులున్నారు.

# వార్డు ఒకటైతే ఓటు మరొకరికా?

- ఒకేవ్యక్తికి 2 ఓట్లు.. 2 చోట్లా?
- వార్డుల తారుమారు ఆపై డబుల్ ఓట్లు!!
- తప్పుల తడకగా ఓటర్ లిస్ట్‌లు
- తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు



**మల్యాల, ప్రభాతవార్త:**

ఒక వార్డు ఓటరుకు మరొక వార్డులో ఓటు హక్కు ఓటర్ లిస్టులో ఒక వ్యక్తికి రెండుసార్లు ఓటు హక్కు,,,,, ఒక వార్డులో నివసిస్తున్న కుటుంబానికి సంబంధం లేని వార్డు లో ఓటు హక్కు కల్పించడం , అంతేకాదు చనిపోయిన వ్యక్తుల పేర్లు కూడా జాబితాలో దర్శన నివ్వడం ఇలాంటి చిత్ర విచిత్రాలు ఇప్పుడు పంచాయతీ ఎన్నికల్లో ఓట్ల కోసం తిరుగుతున్న అభ్యర్థులకు తికమక పెడుతున్నాయి, మరోవైపు తమ పేర్లు సంబంధం లేని ఇతర వార్డులకు కలిపేయడం తో ఓటర్లు కూడా లబోదిబోమంటున్నారు, పంచాయతీ ఎన్నికల ఓటర్ లిస్టులో ఇలాంటి పొరపాట్లు అనేకం జరిగాయి, ఓట్ల కోసం తిరుగుతున్న అభ్యర్థులకు ఏ వార్డులో ఓటర్ను కలవాలో కూడా సందిగ్ధంగా మారగా, తమ ఓటు ఒకరికి తమ వార్డు మరొకటి కావడంతో ప్రజలు విమర్శిస్తున్నారు, ఇలాంటి చిత్ర విచిత్రాలతో మల్యాల మండలంలో ఓటర్ లిస్ట్ లో జరిగిన తప్పులతడక ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి, ఓటర్లు తమ వార్డు అభ్యర్థికి ఓటు వేసే హక్కు కోల్పోయి ఇతర వార్డు సభ్యునికి ఓటు వేసే దుర్గతి పుట్టడం పట్ల ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, మల్యాల మేజర్ పంచాయతీ ఓటర్ లిస్టులో ఏ పేజీ తిప్పినా చనిపోయిన వ్యక్తులు ఒకే ఓటరుకు రెండుసార్లు సీరియల్ నెంబర్ కేటాయించిన జాబితాలో దర్శనమిస్తున్నాయి, లిస్టులో భారీ గా పొరపాట్లు,అవకతవకల మూలంగా అభ్యర్థులు, ఓటర్లు ఏ అభ్యర్థికి వేయాలో, ఏ ఓటర్ ఏ వార్డులో ఉన్నారో గందరగోళంగా మారింది, ఒకే వ్యక్తి పేరిట రెండుసార్లు సీరియల్ నెంబర్ తో ఓటు ఉండడం, పేజీ పేజీలో తప్పులు దొర్లడం వంటివి అధికంగా ఉన్నాయి, డబల్ ఓట్ల నమోదు వల్ల రెండు వార్డులకు సంబంధించిన అభ్యర్థులు ఓటర్ల వద్దకు వచ్చి ఓట్లను అభ్యర్థించడం ఓటర్లు ఖంగు తింటున్నారు, ఒక వార్డులో ఉన్న ఓట్లను మరొక వార్డులకు జంప్ చేయడం ఏంటని ఓటర్లు విమర్శిస్తున్నారు, మల్యాల లోని అనిల్ కుమార్ ఓటర్ కు సంబంధంలేని 15 అవార్డులో చేర్చి క్రమ సంఖ్య 9031 ద్వారా ఓటు ఉండగా అదే లిస్టులో 9057 క్రమసంఖ్య పై మరోసారి కూడా ఓటును ముద్రించారు, నా కుటుంబంలో ఓట్ల న్ని డబుల్ ఎంట్రీ జరిగింది, అయితే తా ను ఓటు ఒకరికి వేసి, పనులకు మరొకరిని అడగాలా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు,కాగా, పంచాయతీ ఎన్నికల ఫైనల్ ఓటర్ లిస్ట్ తయారీలో ఆదరాబాదరగా నిరక్ష్యం వ్యవహరించడం వల్లనే ఇలాంటి తప్పులు దొర్లినట్లు తెలుస్తుంది,

# నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం ఆయన మొదటి విడత పోలింగ్ జరిగే, కాల్వ శ్రీరాంపూర్, మండలం లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించ కూడదని,ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు.పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏసిపి రమేష్, జడ్పీ సీఈవో నరేందర్,ఆర్డీవో గంగయ్య,ఎంపీడీవో జగన్మోహన్ ఆచారి ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఈసీ నిబంధనలకు అనుగుణంగా

# విధులు నిర్వర్తించాలి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- కోనరావుపేట డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో తనిఖీ

**కోనరావుపేట ప్రభాతవార్త:**




రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా కోనరావుపేట మండలం లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతో ఎస్ఈసీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సు లు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు ఆమె వెంట జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీవీహెచ్ఓ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ మ్రరాజం తహసీల్దార్లు, వరలక్ష్మి మ్ర ఎంపీడీఓ సిగ్మ్ రెడ్డి ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత

**జిల్లా ఎస్పీ మహేష్ బి,గితే**

**చందుర్తి ప్రభాతవార్త:**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడతలో జరుగుతున్న చందుర్తి మండలం తోపాటు ఇతర ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికలకు కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు, పంచాయితీ ఎన్నికలను పురస్కరించుకొని బందోబస్త్ కు వచ్చిన పోలీస్ సిబ్బందికి ఎన్నికల విధులపై చందుర్తి పోలీస్ స్టేషన్లో బుధ వారం అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ జరుగు సమయంలో,ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధి కారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సి న అవసరం ఉంద న్నారు.ఎన్నికల సమయంలో రూట్ మొబైల్ పోలీస్ అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ,పోలింగ్ కేంద్రాలు,ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు.ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లు వెంకటేశ్వర్లు, మొగిలి ఎస్సై జిల్లెల రమేష్ పోలీస్ సిబ్బంది.